నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం27
మే 2024
పేజీలు 8

శ్రీ పొట్టిశ్రీరాములు
# నెల్లూరు


## శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి

### .. జిల్లా కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు, (మేజర్ న్యూస్ )** సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు విధులు కేటాయించబడిన సిబ్బంది అందరూ శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని సమర్థవంతంగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ సూచించారు. ఆదివారం ఉదయం నెల్లూరు నగరంలోని డీకేడబ్ల్యూ కళాశాలలో కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాల్లో ఓట్ల లెక్కింపునకు సంబంధించిన అన్ని సందేహాలను ముందుగానే నివృత్తి చేసుకోవాలని కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. జూన్ 4న కనుపర్తిపాడులోని ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉదయం 8 గంటలకు ప్రారంభమవుతుందని, భారత ఎన్నికల సంఘం నిబంధనలను పాటిస్తూ కౌంటింగ్ విధులను అప్రమత్తంగా నిర్వహించేందుకు సిబ్బంది సమాయత్తం కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్, నుడా విసి బాపిరెడ్డి, నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ శర్మద, హెల్త్ ఆఫీసర్ వెంకటరమణ ఉన్నారు.

## ఓట్ల లెక్కింపు సజావుగా సాగుతుందనే నమ్మకం మాకు లేదు.

### - కౌంటింగ్ నిర్వహణకు ఒక అబ్జర్వర్ ను నియమించాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నాం-కాకాణి గోవర్ధన్ రెడ్డి.



**నెల్లూరు పొలిటికల్ (మేజర్ న్యూస్):** జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో ఓట్ల లెక్కింపు సజావుగా సాగుతుందనే నమ్మకం మాకు లేదు, కౌంటింగ్ నిర్వహణకు ఒక అబ్జర్వర్ ను నియమించాలని ఎన్నికల సంఘాన్ని కోరుతున్నామని కాకాణి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణిలోవ్యవహరించింది.పోలీస్ అధికారులను ఉద్దేశ్యపూరీతంగా బదిలీ చేసింది. కొత్తగా బాధ్యతలు చేపట్టిన పోలీస్ అధికారులు ఉద్రిక్తలు రెచ్చగొట్టారు.వైసీపీ బలంగా ఉన్న చోట క్యాడర్ ని భయభ్రాంతులకు గురి చేశారు. మాచర్ల ఘటన వీడియో ఎలా బయటికి వచ్చిందో చెప్పలేని దుస్థితిలో ఎన్నికల కమిషన్ ఉంది.ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని మా అభిప్రాయం.నెల్లూరు జిల్లాలోని కొన్ని పోలింగ్ బూతుల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదు. ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల యంత్రాంగం ఘోరంగా విఫలమైంది.ఎన్నికల నిధులు దుర్వినియోగం, వైపల్యంపై జిల్లా ఎన్నికల అధికారి ( జిల్లా కలెక్టర్ ) పై రాష్ట్ర ఎన్నికల సంఘానికి పిర్యాదు చేసాము.మాజీ మంత్రి సోమిరెడ్డి పట్టపగలు ఓటర్లకి డబ్బులు పంచితే.దాని మీద వీడియో క్లిప్పింగ్, ఆధారాలతో సహ.పిర్యాదు చేస్తే జిల్లా ఎన్నికల అధికారి ( జిల్లా కలెక్టర్ ) పట్టించుకోలేదు.మానవతా దృక్పధంతో సోమిరెడ్డి డబ్బులు పంచాడని జిల్లా ఎన్నికల అధికారి నివేదికలో పేర్కొనడం హాస్యాస్పదం అని అన్నారు.ఈ వ్యవహారంపై ఎన్నికల కమిషన్ స్పందించకపోతే హైకోర్టుకు వెళ్తాను.వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు డబ్బులు పంచారని సోషల్ మీడియాలో వచ్చిన వార్త ఆధారంగా తోటపల్లి గూడూరు పోలీస్ స్టేషన్ లో జిల్లా ఎన్నికల అధికారి ( జిల్లా కలెక్టర్ ) ఆదేశాలతో పిర్యాదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసారు.జిల్లా కలెక్టర్ పక్షపాత ధోరణిలో పని చేశారు అని చెప్పడానికి ఇంత కన్నా ఉదాహరణ కావాలా అని పేర్కొన్నారు.

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు



### - కార్డెన్ సర్చ్ లో 51 బైకులు స్వాధీనం

### - జిల్లా ఎస్పీ హాఫీజ్ వెల్లడి

**నెల్లూరు క్రైం, మేజర్ న్యూస్** చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ కె ఆరీఫ్ హాఫీజ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లాలో పోలీసులు విస్తృతంగా కార్డన్ సర్చ్ ను నిర్వహించారు. ఈ సర్చ్ లో దాదాపు 51 బైకులు, 2 ఆటోలను స్వాధీనం పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అణచివేత, దొంగతనాల నివారణ, అసాంఘీక శక్తుల ఏరివేతే కార్డన్ సర్చ్ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. జిల్లాలోని కోవూరు, కావలి 2 టౌన్, పొదలకూరు, కొడాపురం, అల్లూరు, కలిగిరి, కొడవలూరు, జలదంకి, సీతారామపురం, చేజర్ల, దుత్తలూరు, ఉదయగిరి, కందుకూరు టౌన్ పరిధిలలో కార్డన్ సర్చ్ నిర్వహించమన్నారు. ఈ ప్రాంతాల్లో ఎవరైనా గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తుంటే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ఆపరేషన్ లక్ష్యం పరారీలో ఉన్న నేరస్తులను గుర్తించి అదుపులోకి తీసుకోవడం, చోరీ సొత్తు, అనుమానంగా ఉన్న రికార్డులు లేని అన్నీ వస్తువులు, వాహనాలు, అక్రమ మద్యం, ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను విక్రయించి వ్యక్తులను గుర్తించడం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రజలు ధైర్యంగా ఉంటూ నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు సమీపంలోని పోలీస్ స్టేషన్లకు సమాచారం అందించాలని. ఫలితంగా నేరస్తుల ఆగడాలను అరికట్టడం జరుగుతుందన్నారు. ఈ తనిఖీలలో పలువురు సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నిషేధం ఉన్నట్టా... లేనట్టా...?





**బుచ్చిరెడ్డిపాలెం (మేజర్ న్యూస్)** ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణం కాలుష్యం తప్పదని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న మార్కెట్లో, హెూటల్లో ప్లాస్టిక్కవర్లలో నిత్యావసర సరుకుల నుండి కూరల ప్యాకింగ్ కు ప్లాస్టిక్ కవర్ల వినియోగం కొనసాగుతూనే ఉంది. చూస్తుంటే అసలు ప్లాస్టిక్ పై ఉన్నట్టా లేనట్టా అన్న అనుమానం కలుగుతుంది. వ్యర్థ ప్లాస్టిక్ లో 10 శాతమే రీసైక్లింగ్ అవుతుంది. ఆహార ప్యాకింగ్, బాటిల్లు వాటి మూతలు, స్ట్రాలు, ఆహార డబ్బాలు, పెన్నులు, టూత్ బ్రష్ లు ఇలా ఎన్నో రకాల ప్లాస్టిక్ వస్తువులను వాడడం వలన పర్యావరణానికి మానవాళి ఆరోగ్యానికి పెను ప్రమాదంగా మారనుంది. ప్లాస్టిక్ను పూర్తిగా నిషేధించామని వాటిని వినియోగించకూడదని, అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలంటూ గతంలో ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలుఇవ్వడం జరిగింది. నిషేధమంటూ దాడులు చేయడంమినహా పూర్తిస్థాయిలో అరికట్టలేక పోతున్నారు. ఇప్పటికీ దుకాణాల్లోప్లాస్టిక్ కవర్ల కొనసాగుతూనే ఉంది. అక్కడక్కడ కొంత వినియోగం తగ్గిన అధిక శాతం వినియోగిస్తున్నారు. చికెన్ దుకాణాల్లో, టీ దుకాణాల్లో ప్లాస్టిక్ కవర్లలోనే టీ పార్సిల్ కొనసాగుతుంది. ఇప్పటికీ ప్లాస్టిక్ గ్లాసులు, కవర్లు పలు రకాలవస్తువులను ప్లాస్టిక్ తో తయారు చేస్తూ విక్రయిస్తున్నారు. ప్రమాదకరమైన ప్లాస్టిక్ ను నిషేధించేందుకు ఉత్పత్తి వద్ద తగిన చర్యలు తీసుకోవాల్సి ఉంది. ఎక్కడ చూసినా చెత్త కుప్పల్లో ప్లాస్టిక్ కవర్లో కనిపిస్తున్నాయి. నిషేధించేందుకు ఎంత ప్రయత్నించినా ఇది అమలు కావడం లేదని చెప్పకనే చెప్పవచ్చు, వివిధ అవసరాల కోసం మార్కెట్కు వెళ్ళినప్పుడు తప్పనిపరిస్థితుల్లో ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం తప్పడం లేదు. ఆదివారం వస్తే జ్యూట్ బ్యాగ్, లోన ప్లాస్టిక్ కవర్లలో మాంసం, చికెన్ ఇలా దుకాణా దారులు విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తున్న పట్టించుకునే వారే లేరని ప్రజలు అధికారులు పూర్తిస్థాయిలో నిషేధం వైపుగా దృష్టి సారించాలనిప్రజలు కోరుతున్నారు.

## కార్యదర్శులకు అధికారాలు ఎప్పుడు ఇస్తారు.....?

### -పంచాయతీ కార్యదర్శుల ప్రశ్న,

### జీవో వచ్చి మూడు నెలలైనా అమలు కాని వైనం,

### -ప్రస్తుతం సచివాలయాలకే పరిమితం

### -అస్తవ్యస్తంగా గ్రామ పంచాయితీల పనితీరు

### అధికారాలు ఎప్పుడిస్తారు... ?



**ఉదయగిరి (మేజర్ న్యూస్)** వారంతా పేరుకే పంచాయతీ కార్యదర్శు లు.. కానీ వారి విధులన్నీ సచివాలయాలకే పరిమితం... ఓ వైపు వందలాది పంచాయతీల్లో పోస్టులు ఖాళీగా ఉన్నా, పంచాయతీ కార్యదర్శులు కళ్లెదుటే ఉన్నా,వారికి మాత్రం అధికారాలు దక్కలేదు. కార్యదర్శులు లేక పంచాయతీల పనితీరు పూర్తిగా దెబ్బతింటున్నా ప్రభుత్వం పట్టించుకోలేదు. కార్యదర్శులకు అధికారాలు ఇస్తామని 2022లోనే జీవో నెంబరు 149ని విడు దల చేసిన ప్రభుత్వం దాన్ని బుట్టదాఖలు చేసింది. తాజాగా ఎన్నికల హడావుడి నేపథ్యంలో ఫిబ్రవరి 15న మరోమారు జీవో ఎంఎస్ నెం.11 పేరుతో మరో జీవో విడుదల చేసింది. ఈసారి కూడా అది అమలుకు నోచుకోలేదు. దీంతో పంచా యతీ వ్యవస్థ ఎప్పుడు గాడినపడుతుందో ఎవరికీ తెలియడం లేదు.

**మూడు నెలల క్రితమే జీవో**

బాధ్యతలు అప్పగించారు. దీంతో ఒక పంచాయతీ.. ఒక కార్యదర్శి పేరుతో సచివాలయ పరీక్షల్లో ఎంపికైన వారిని ని యమించినా వారికి మాత్రం పూర్తి విధులు దక్కలేదు. సీని యర్ కార్యదర్శి కనుసన్నల్లో వీరు పనిచేయాల్సి ఉంది. దీం తో ఒక్క

మిగతా 2లో

## శభాష్ ఆనం... మానవత్వంకు అభివందనం.....

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** ఆత్మకూరు ప్రాంతంలో ఆదివారం జరిగిన ఓ ప్రమాదసంఘటనలో మాజీ మంత్రి, నియోజకవర్గ తెలుగుదేశం అభ్యర్థి ఆనం రామ నారాయణరెడ్డి చూపిన మానవత్వంకు అందరూ అభివందనం తెలుపుతూ శభాష్ ఆనం అని కొనియాడారు. వివరాలిలా ఉన్నాయి. నెల్లూరు-ముంబాయి రహదారిపై ఆత్మకూరు మండలం వాసిలి సమీపంలో శాంతినగరం వద్ద బైపాస్రోడ్డుపై వెళుతున్న



మిగతా 2లో

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న వినియోగదారులకు రూ .3 లక్షల అపరాధ రుసుము.

**నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్):**కోవూరు డివిజన్ నెల్లూరు రూరల్స్ డివిజన్ లలో డి.పి.ఈ. విజిలెన్స్ విభాగం వారు రాత్రి రొయ్యల గుంటలకు అక్రమ విద్యుత్ వాడుతున్న వారిపై నైట్ రైడ్స్ నిర్వహించడం జరిగింది. ఈ నైట్ రైడ్స్ లో విద్యుత్ డి.పి.ఈ. విభాగం వారు, ఏ.పి.టి.ఎస్.సర్కిల్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది పాల్గొన్నారు.ఈ నైట్ రైడ్స్ లో రొయ్యల గుంటలకు అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న ఇద్దరు రొయ్యల గుంటల రైతులకు , ఇద్దరు గృహ వినియోగదారులకు సుమారు 3 లక్షల వరకు అపరాధ రుసుము విధించినట్లు డి.పి.ఈ. విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్ తెలపడం జరిగింది.వారికి వెంటనే నోటీసులు పంపిస్తున్నామని తెలిపారు. విద్యుత్ చౌర్యం పై ఆకస్మిక తనిఖీలు జరుగుతూ ఉంటాయని, వినియోగదారులు అక్రమ విద్యుత్ వాడకం చట్ట రీత్యా నేరమని డి.పి.ఈ. విభాగం వారు తెలిపారు.

## స్ట్రాంగ్ రూములను పరిశీలించిన కలెక్టర్



**నెల్లూరు, ( మేజర్ న్యూస్)** ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు రోజువారీ తనిఖీల్లో భాగంగా ఆదివారం కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట నెల్లూరు సిటీ అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి వికాస్ మర్మత్ ఉన్నారు.

## శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామికి పుష్పయాగం ,ఏకాంత సేవ.



**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):**శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా నరసింహకొండ పై వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం నందు ఆదివారం నాడు పుష్పయాగం ,ఏకాంత సేవ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరా చార్యులు ఆద్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చారణ ల మధ్య స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ముగిశాయి. పుష్పయాగం సంధర్బంగా స్వామి వారి వివిధ రకాల పుష్పాలతో పూజ చేయడం జరిగినది. పుష్పయాగం ఉభయ కర్తలుగా నెల్లూరు వాస్తవ్యులు గుంజి మురలి కృష్ణ ,కమల దంపతులు వ్యవహరించగా , ఏకాంత సేవ కు ఉభయ కర్తలుగా రావు సాహెబ్ విశ్వనాధ రావు కుటుంబ సభ్యులు వ్యవహరించగా ఈ పూజ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి వి గిరికృష్ణ ,అర్చక సిబ్బంది ,దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు .ఈ సంధర్బంగా బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన అదికారులకు , అన్నీ శాఖల సిబ్బంది కి ,ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా వారికి ధన్యవాధాలు తెలియచేసారు .శ్రీ లక్ష్మి చెన్నకేశవ నాట్య మండలి వారిచే శ్రీ కృష్ణార్జున యుద్ద సీను ,చెంచులక్ష్మి గిరిజన నాట్యమండలి వారి కామెడీ నాటకం భక్తులను అలరించాయి.

# కార్యదర్శులకు అధికారాలు ఎప్పుడు ఇస్తారు.....?

పంచాయతీ.. ఒక్క కార్యదర్శికి మోక్షం దక్కలేదు.

**అస్తవ్యస్తంగా పంచాయతీ పాలన**

మూడు నెలల కిందట జీవోఎంఎస్ నెంబరును డీడీవో కోడ్ విధులు లేకపోవడంతో పంచాయతీ కార్యదర్శులుగా నియమించిన డీడీవో కోడ్ ఉన్న సీనియర్ గ్రేడ్- 1,2,3,4 కార్యద రులదే పెత్తనమైంది. దీంతో వీరు పంచాయతీ కార్యదర్శు 11ని విడుదల చేశారు. ఈ జీవో ప్రకారం గ్రామ జనాభా 500 దాటిన ప్రతి పంచాయతీకి ఒక కార్య దర్శిని నియమించాలి. ఇందు కోసం. అదనంగా మరికొన్ని గ్రామ పంచాయతీ లకు డీడీవో కోడ్ను కొత్తగా రూపొందిం చాల్సి ఉంది. అప్పుడు మాత్రమే పంచాయ తీల సంఖ్యతో సమానంగా కార్యదర్శులు నోచుకోలేదు. ఉద్యోగుల ఆందోళన చేసినప్పుడల్లా తూతూ మంత్రంగా చర్యలు తీసుకోవడమే. తప్ప ఫలితం లేదు. ఒక పంచాయతీ ఒక కార్యదర్శి దస్త్రాలపై కిందటేడాది సెప్టెంబ రులోనే సీఎం సంతకం చేసినా ఈ రోజు వరకూ అది ఆచరణకు నోచుకోలేదు. దీంతో జీవోనే పెద్ద బూటకమని ఆర్థమై ఎన్నికల ముందు కార్యదర్శులు ఆందోళన చేప ట్టారు. కానీ ఫలితం లేకుండా పోయింది.సచివాలయ పరీక్షల ద్వారా ఎంపికైన కార్యదర్శులకుప్రేక్షక పాత్రవహిస్తున్నారు. దీంతోపంచాయతీలపాలన అస్తవ్య స్తగా మారింది.

గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీరు, వీధిలైట్లనిర్వహణజిల్లాలో 722 గ్రామపంచాయతీలు ఉన్నాయి. 659 గ్రామ సచివాలయాలున్నాయి. ఇవి కాకుండా మున్సిపా లిటీ, కార్పొరేషన్లో మరో 262 వార్డు సచివాలయాలు న్నాయి. జిల్లాలో సుమారుగా 416 మందికిపైగా గ్రేడ్ 1234 పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు. గత ప్రభు త్వంలో జిల్లాలోని పంచాయతీలను 436 క్లస్టర్లుగా విభజించి ఒక్కొక్క క్లస్టర్కు ఒక్కొక్క పంచాయతీ కార్యదర్శిని నియమించింది. వైసీపీ ప్రభుత్వం వచ్చాక పట్టించుకునే ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క కార్యదర్శిని నియ మించాలనే ఉద్దేశంతో 2020లో సచివాలయ పరీక్షల పేరుతో గ్రేడ్- 5 కింద రిక్రూట్ చేసుకుంది. దీంతో జిల్లా వ్యాప్తంగా ఒక్కొక్క పంచాయతీకి ఒక్కొక్క కార్యదర్శి ఉన్నా గ్రామ పంచాయతీల పాలన మాత్రం గ్రేడ్ 1,2,3,4 కార్యదర్శుల ఆధ్వర్యంలోనే సాగుతోంది.

**ఒక్క కార్యదర్శి మాటేంటి..?**

జిల్లాలో సచివాలయ పోస్టులు ఎంపిక కాక ముందు 416 మంది గ్రేడ్ 1,2,3,4 కార్యదర్శులు ఉన్నారు. జిల్లాలోని 722 పంచాయతీలను రెండు, మూడు పంచాయతీలను కలిపి క్లస్ట ర్ ఏర్పాటు చేసివీరికే ఇన్చార్జివారు లేక అవున్నా, అది ఆచరణకు అమలు కానిభారం సర్పంచులపైనపడింది.కొత్తప్రభుత్వంలోనైనాఒక్క పంచాయతీకి.. ఒక్క కార్యదర్శిచొప్పున నియమించిడీడీవో కోడ్ను జారీచేయాలని సచివాలయ పరీక్షల్లో ఎంపికైనకార్యదర్శులు కోరుతున్నారు.

# శభాష్ ఆనం... మానవత్వంకు అభివందనం.....

ఒక సిమెంటుట్యాంకర్ అదుపుతప్పి పొలాల్లో బోల్తాకొట్టింది. ఈసంఘటనలో డ్రైవర్ ట్యాంకర్లో ఇరుక్కుపోయాడు. అదే సమయంలో నెల్లూరునుండి ఆత్మకూరుకు వస్తున్న మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తన కారును నిలిపి మానవత్వంతో వెంటనే పోలీసులకు, 108అంబులెన్స్వాహనానికి స్వయంగా ఫోన్చేసి వారిని రప్పించి ట్యాంకరులో ఇరుక్కున్న డ్రైవర్ను వెలికితీయించారు. ఆనం అక్కడే ఉండి స్వయంగా పర్యవేక్షించి డ్రైవర్ ప్రాణాలను కాపాడారు. ఆ డ్రైవర్ గాయపడడంతో 108వాహనంలో ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆయన ఆరోగ్యపరిస్థితి నిలకడగా ఉందని సమాచారం. సీనియర్నేత, మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమార్గంలో పయనిస్తూ ప్రమాదసంఘటన చూసి మానవత్వంతో స్పందించి తనవంతుగా అధికారులకు ఫోన్ద్వారా సమాచారమందించి ఆయన అక్కడే ఉండి ట్యాంకర్లో ఇరుక్కున్న డ్రైవర్ ప్రాణాలను కాపాడారు. ఈసమాచారం తెలుసుకున్న ఆత్మకూరువాసులు పలువురు ఆనం మానవత్వంను అభినందించి శభాష్ ఆనం అంటూ



కొనియాడారు. ఆత్మకూరు ప్రాంతంలో అభివృద్ధి ప్రదాతగా పేరుగాంచిన రామనారాయణరెడ్డి అటు అభివృద్ధి,సంక్షేమంలోనే కాకుండా మానవత్వంలో కూడా చొరవచూపి అందరిచేతా కొనియాడబడడంతోపాటు ఆపదలో ఉన్న డ్రైవర్ప్రాణాలను కాపాడగలిగిన సంతృప్తి పొందారు. ప్రజాసేవలో మేటి,మానవత్వంలో ఘనాపాటి అని పలువురు అభిప్రాయపడ్డారు.

# తీవ్రరూపం దాల్చుతోన్న 'రెమాల్' తుఫాన్



**నెల్లూరు (మేజర్ న్యూస్ )** బంగాళాఖాతంలో ఏర్పడిన రెమాల్ తుపాను.. తీవ్ర తుఫానుగా మారనుంది. ఈ తుఫాను బంగ్లాదేశ్ కేపుపారా కూ దక్షిణంగా 330 కిలోమీటర్ల దూరంలో.. వెస్ట్ బెంగాల్ సాగర్ ఐలాండ్కు 330 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉంది. గంటకు 12 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఉత్తర దిశగా ప్రయాణిస్తూ మరింత బలపడుతుంది. ఈరోజు అర్ధరాత్రి బంగ్లాదేశ్ కేపూపారా %-% వెస్ట్ బెంగాల్ సాగర్ ఐలాండ్ మధ్య రెమాల్ తుఫాను తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో గంటకు 110 నుంచి 120 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయి. అత్యధికంగా 135 కిలోమీటర్ల వేగంతో గాలుల వీసే అవాకశం ఉన్నట్లు వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. తుపాను నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, త్రిపుర, మిజోరం, మణిపుర్, నాగాలాండ్, అస్సాం, మేఘాలయ, అండమాన్, నికోబార్ దీవుల ప్రభుత్వాలను భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అప్రమత్తం చేసింది.

ఈ క్రమంలో మే 27వ తేదీ వరకు సముద్రంలో వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచనలు జారీ చేసింది. దీని ప్రభావం ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఈశాన్య రాష్ట్రాల్లో మంగళవారం వరకు భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణ మీదుగ ఆవర్తనం.. కేరళ పరిసర ప్రాంతాలపై మరో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీంతో పశ్చిమ దిశ నుంచి ఏపీ వైపు గాలులు వీస్తున్నాయి. దీని ప్రభావంతో ఏపీలో పలుచోట్ల చెదురు మొదురు వర్షాలు.. ఒకటి రెండు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. బంగాళాఖాతంలో తుఫాను నేపథ్యంలో పోర్టుల్లో ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు.తుఫాను ప్రభావం వల్ల శనివారం ఆంధ్రప్రదేశ్లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. అనంతపురం, ఎన్టీఆర్, గుంటూరు, ఏలూరు, కృష్ణా, పశ్చిమగోదావరి, ప్రకాశం, శ్రీసత్యసాయి తదితర జిల్లాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. అనంతపురంలో శుక్రవారం రాత్రి భారీవర్షం కురిసింది. అత్యధికంగా కళ్యాణదుర్గం మండలంలో 86.4, కణేకల్లులో 70, ఉరవకొండలో 62 మి.మీ.లు వర్షపాతం నమోదైంది. శ్రీసత్యసాయి జిల్లాలోని మడకశిర మండలంలో 72.2 మి.మీ.లు, కనగానపల్లి మండలంలో 63 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. ఆదివారం కూడా రాష్ట్రంలో పలుచోట్ల వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. తుపాను ప్రభావంతో వరుసగా కురుస్తున్న వర్షాల ధాటికి పంటలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దీంతో చేతికి వచ్చిన పంట వర్షం పాలు కావడంతో రైతన్నలు కన్నీరు పెట్టుకుంటున్నారు.

## శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి కి వసంతోత్సవం, ఏకాంత సేవ.

**నెల్లూరు కల్చరల్ (మేజర్ న్యూస్):**నెల్లూరు నగరంలో శ్రీ ప్రసన్న చెన్నకేశవ స్వామి 18 వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం స్వామి, అమ్మవార్లకి వసంతోత్సవం, ఏకాంత సేవలు జరిగాయి. ఈఏకాంత సేవకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి, అమ్మ వార్లని దర్శించుకున్నారు. ఇక్కడ స్వామి వారిని దర్శించుకుంటే వారి కోరికలు



నెరవేరుతాయి అని భక్తుల యొక్క నమ్మకం. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ, ఉభయ కర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## కౌంటింగ్ రోజున ఎవరైనా అల్లర్లకు పాల్పడితే చర్యలు తప్పవు : సీఐ



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :–** రాబోవు జూన్ 4వ తేదీ జరిగే ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బుచ్చిరెడ్డిపాలెం సిఐ హైమారావు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కౌంటింగ్ రోజు మరియు దానికి ముందు దానికి తరువాత రోజుల్లో ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే వారికి కఠిన చర్యలు తప్పవని బుచ్చిరెడ్డిపాలెం సిఐ హెచ్చరించారు. ఆదివారం ఒక ప్రకటనలో భాగంగా సీఐ తెలిపిన వివరాలలోకి వెళితే మండల వ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన వారిని బైండోవర్ చేయడం జరిగిందని సీఐ తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజున గ్రామాలలో ఎలాంటి అల్లర్లు కానీ గొడవలు కానీ సృష్టించడానికి ప్రయత్నిస్తే అట్టి వారిపై నాన్బెయిలబుల్ సెక్షన్ కింద కేసు నమోదు చేసి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ప్రస్తుతం 144 సెక్షన్ 30 యాక్ట్ అలాగే ఎలక్షన్ కోడ్ అమలులో ఉండడంతో గ్రామాల్లోని ప్రజలు అనవసరంగా గుంపులు గుంపులుగా ఉండకూడదని తెలియజేశారు. అంతేకాకుండా పెట్రోల్ బంక్ యజమానులు తమ కస్టమర్లకు బాటిళ్లలో లూజు పెట్రోల్ అమ్మడానికి వీలు లేదని మరీ ముఖ్యంగా ఎటువంటి టపాసులు మండల వ్యాప్తంగా ఎవరు అమ్మకూడదని చట్ట విరుద్ధంగా ఎవరైనా తీసుకొని వచ్చి కాల్చిన యెడల అలాంటి వారిపై కూడా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ హైమారావు తెలిపారు. పైన తెలిపిన ఎలాంటి చట్ట వ్యతిరేకత కార్యకలాపాలకు మండల ప్రజలు ఎవరు పోకూడదని ఆయన ప్రత్యేకంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### పేట దర్గాను దర్శించుకున్న కేతం రెడ్డి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ వారి దర్గాను ఆదివారం టిడిపి యువ నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి దర్శించుకున్నారు ఈ సందర్భంగా దర్గా లోపల ఉన్న ఖాజా నాయబ్ రసూల్ దొరసానమ్మల సమాధులపై గలేఫ్ వస్త్రాలు పూల దుప్పట్లు కప్పి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని అలాగే నెల్లూరు ఎంపీగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలవాలని జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టిడిపి అభ్యర్థులు గెలవాలని ప్రార్థించినట్లు తెలిపారు ముఖ్యంగా ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించామన్నారు ఇంతటి ప్రముఖ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెల 4వ తేదీ జరగబోయే ఎన్నికల లెక్కింపులో తెలుగుదేశం పార్టీ ఆంధ్ర రాష్ట్రంలో విజయదంక మోగించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఫజల్ స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహనీయుల మాటలే మనకు స్ఫూర్తి



**బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:–**మహనీయుల ఆణిముత్యాల్లాంటి మాటలను మనం స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థానానికి ఎదగాలని గ్రంథాలయ అధికారిణి కే. మంజులత అన్నారు. బుచ్చిరెడ్డిపాలెం శాఖ గ్రంథాలయంలో ఆదివారం వేసవి శిబిరంలో భాగంగా "నేను నచ్చిన మహనీయులు" అనే అంశంపై పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ మహనీయుల జీవన విధానం, నిరాడంబరత, ధైర్యం, ఆత్మవిశ్వాసం మనకు అందించిన ఆయుధాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో మార్పు రావాలంటే చదవు ఒక్కటే మార్గమని తెలిపారు. ఆదిమ మానవుడు నుండి ఆధునిక మానవుడిగా మారడానికి, శాస్త్ర,సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు రావడానికి శాస్త్రవేత్తల కృషే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిసోర్స్ గ్రూప్ సభ్యులు గండికోట సుధీర్ కుమార్, విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్. పెంచల నారాయణ, గ్రంథపాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మందుబాబులుగా మారుతున్న మైనర్లు



### టీనేజ్ నుంచే మద్యపానానికి అలవాటు పడుతున్న యువత-

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్ న్యూస్:–** దేశంలో మద్యపానానికి అనుమతించే వయసు 18 నుండి25 సంవత్సరాల మధ్య ఉన్నప్పటికీ,అతి తక్కువ వయసుగల మైనర్లు మద్యపానాన్ని సేవించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తుంది.కొన్ని సంవత్సరాల క్రితం మద్యసేవన పరులు వయస్సు సంవత్సరాల గాను 20 సంవత్సరాల క్రితం మద్యసేవన వయోపరిమితి 28 సంవత్సరాలుగాను ఉన్నప్పటికీప్రస్తుత పరిస్థితుల్లో మద్యపాన సేవకులు వయోపరిమితి 13సంవత్సరాలుగా తయారయింది. 13 సంవత్సరాలువయస్సు ఉంటే సుమారుగా ఏడవ తరగతి లేదా ఎనిమిదవ తరగతి చదివే వయస్సులోమద్యపానాన్ని సేవించే సంఖ్య అధికంగా ఉండటే విచారకరమే. టీనేజర్లు మత్తుకు గురి అవుతున్నారు. నేటి వెసనపరులైన భవిష్యత్తులో అనారోగ్యానికి గురయ్యే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. తాగుబోతు ప్రియులు రోజు రోజుకి లిక్కర్ అమ్మకాలలో శాతం ప్రపంచం అధిక స్థానంగా భారతదేశంలో మద్యం అమ్మకాలు చరిత్ర సృష్టిస్తుందని వారు అనుకుంటున్నారు. మందువిచ్చలవిడిగా అమ్మకాలు జరుపుతూ ఎక్సైజ్ శాఖ ప్రోత్సలంతో అమ్మకాలు రిటైల్, బెల్టు దుకాణాల ద్వారా అధిక రేట్లకు అమ్మకంజరుపుతుండడంతో త్రాగడానికి బానిసై ఎంతోమంది కూలీలు తమ దిన సంపాదన త్రాగడానికి ఖర్చు చేస్తూ,కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో ఎన్నో కుటుంబాలు అలమటిస్తున్నాయని ఇది చాలా బాధాకరమని విచారణవ్యక్తం చేస్తున్నారు.చాలా రాజకీయ పార్టీలు మద్యపాన నిషేధం అమలు చేస్తామని రెట్టింపు స్థాకులను దించి అవకాశాలు కల్పిస్తున్నారు.ఏ ఒక్క ప్రభుత్వం నేటి మద్య నిషేధం అమలు చేయలేదని అనేక కుటుంబాలలో పడే ఏ ప్రభుత్వం పాపాన పోలేదన్నది వాస్తవం.మహిళలు పై ఉద్యమాలు చేసిన నీరు కారుతున్నాయి కార్యరూపం దాల్చడం లేదు. ముఖ్యమంత్రిగా ఉన్న నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ జరిగినప్పుడు తెలుసుకొని ఎన్టీఆర్ మద్యపాన నిషేధాన్ని శభాష్అనిపించుకున్నారు. అతి కొద్ది కాలంలో ఎన్టీఆర్ స్థాపించబడిన తెలుగుదేశం పార్టీ నుండి వరకు పరిపాలించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వరకు అమలు కాలేదు. మద్యం పారుతుందని అనేకమంది మహిళలు పర్వతమై ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని తెలిపారు. అన్ని విషయాల్లో పొందిన వైయస్ జగన్మోహన్ రెడ్డి అర్థం చేసుకొని మద్యపాన నిషేధాన్ని అమలు చేసి, గంజినీరు ప్రాప్తించే చొరవ తీసుకుంటారని మహిళా లోకం భావించిన, జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని గగ్గోలు పెడుతుంది స రాబోయే ప్రభుత్వమైన అమలు చేయాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

## అభివృద్ధికి నోచుకోని ఆత్మకూరు చేనేత కార్మికులు

### - మౌలికవసతులు కరువు

### - అధునాతన మగ్గాల యోచన మృగ్యం

**ఆత్మకూరు,మేజర్న్యూస్:** దశాబ్దాలు గడిచిపోతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా ఆత్మకూరు ప్రాంతంలో చేనేత కార్మికుల తలరాతలు మాత్రం మారడం లేదని పలువురు కార్మికులు ఆవేదనతో చెబుతున్నారు. ప్రభుత్వం మగ్గాలున్నవారికి ఏదో ఆర్థిక తాత్కాలిక సాయమందిస్తున్నారే తప్ప తమ వృత్తిని అభివృద్ధి పరిచేలా నేటి ఆధునాతన విధానంలో చేనేత సాగించేలా మరమగ్గాలను సమకూర్చే యోచనే ఏ ప్రభుత్వం చేయడం లేదని వారు వాపోతున్నారు. ఆత్మకూరు తాలూకాలో ఆత్మకూరు, సంగం, పొంగూరు, పోలిరెడ్డిపల్లి, యర్రబల్లి, సంగం, హసనాపురం, ఏఎస్పేట, గండువారిపల్లి, కావలియడవల్లి, జమ్మవరం, దూబగుంట, జువ్వలగుంటపల్లి, చందలూరుపాడు తదితర గ్రామాల్లో చేనేత కార్మికులు ఉన్నారు. అయితే అయితే గతంలోలాగా వారు చేనేత వృత్తి సాగిస్తే గిట్టుబాటు ధర లభించడం లేదు. దాంతో చాలామంది వృత్తికి దూరమవుతున్నారు, కాని ఇతర వృత్తుల్లో సాగలేక చాలామంది ఇబ్బందిపడుతున్నారు. వారిలో మగ్గాలున్నవారికి ప్రభుత్వం తాత్కాలిక ఆర్థిక సాయమందించినా ఫలితం లేదని, శాశ్వత ప్రాతిపదికన తాము వృత్తిని సాగించాలంటే తమకు కొంత శిక్షణనిచ్చి ఆధునిక మరమగ్గాలను ప్రభుత్వం సమకూర్చితే తాము వృత్తిద్వారా జీవనోపాధి పొందగలమని, గతంలోలాగా బ్రతుకు సాగించగలమని చెబుతున్నారు. 1975వరకు తమ చేనేత వృత్తి బాగుండేదని, అనంతరం క్రమీణా గిట్టుబాటు కాని పరిస్థితి ఏర్పడిందని, తమకు బ్యాంకుల ద్వారా రుణసౌకర్యం కూడా కల్పించలేదని ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వీవర్స్కాలనీ వాసులు చెబుతున్నారు. చేనేత వస్త్రాలకు డిమాండ్ పెరిగినా ఆ గిరాకికి తగ్గట్లుగా తాము అధునాతనరీతిలో నేతనేసే పరిస్థితి లేదని, నాటుమగ్గాలపై సాధ్యం కావడం లేదని చెబుతున్నారు. ఆత్మకూరు వీవర్స్కాలనీలో పాతికేళ్ళ క్రితం 50కుటుంబాల వాఇరం ప్రభ్వుం అప్పట్లో మంజూరుచేసిన చిన్నపాటి గృహాలు నిర్మించుకున్నామని, కుటుంబాల సంఖ్య 70కుపెరిగినా ప్రభుత్వం నుండి తగిన ఆదరణ లభించలేదని, తమకు పాఠశాల లేదని, అంతర్గత రహదారులు, సైడుకాలువలు లేవని, కాలనీలో ఆక్రమణలు పెరిగిపోయాయని, తమ వృత్తి గిట్టిబాటు కాక కొందరు వలసవెళ్ళారని చెబుతున్నారు. మగ్గాలున్న వారికి ప్రభుత్వం 24వేల రూపాయలవంతున సాయమందించిందని, కానీ శాశ్వత



ప్రతిపదికన మరమగ్గాలు మంజూరు చేయాల్సిన అవసరం అనివార్యమని వారు పేర్కొన్నారు. గతంలో నెల్లూరుపాళెం పంచాయతీలో ఉన్న తమ ఓట్లు మాత్రం ఆత్మకూరు పంచాయతీలో ఉండడంతో అభివృద్ధికి నోచుకోలేదని, అయితే మున్సిపల్ పరిధిలో చేర్చినా తగిన మౌలికవసతులు కల్పించడం లేదని, గృహాలకు మరమ్మత్తులు లేదా కొత్తగా ఇళ్ళు మంజూరుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు చెబుతున్నారు. తమ కాలనీనుండి రోడ్డు వెంబడి చిన్నారులు ఆత్మకూరు పట్టణంలోకి బడికి వెళ్ళడం ఇబ్బందికరంగా ఉందని, తమ కాలనీలోనే ఒక స్కూలు ఏర్పాటుచేయాలన్న తమ కోరిక కంఠశోషగానే మిగిలిందని వారు పేర్కొన్నారు. పవర్లూమ్స్ (విద్యుత్ మగ్గాలు ) మంజూరుకు అనేక దఫాలు విన్నపాలు చేసినా ఎవరూ పట్టించుకోలేదని కూడా వారు ఆవేదనతో చెబుతున్నారు. పాతికేళ్ళకు ముందు నిర్మించిన చిన్నపాటి కాలనీ గృహాలు శిథిలం కాగా వాటి మరమ్మత్తులకు సాయమందించాలని ప్రభుత్వాలకు విన్నపాలు చేసినా ఫలితం లేకపోయిందని వారు చెబుతున్నారు. తమ చేతివృత్తికి ఆధునికత కల్పిస్తే తమ జీవనశైలిమారుతుందని, తగిన ఉపాధి లభిస్తుందని వారు చెబుతున్నారు. పాతికేళ్ళక్రితం ఇచ్చిన గృహాల స్థానే కొత్తగా పక్కాగృహాలు మంజూరు చేయాలని కూడా వారు కోరుతున్నారు. పవర్మగ్గాలపై నేతనేసే శిక్షణా కార్యక్రమం తమ కాలనీలోనే ఏర్పాటు చేసి శిక్షణానంతరం సబ్సిడీతో పవర్లూమ్స్ను మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. నెల్లూరు, వెంకటగిరిలాగా ఆత్మకూరు ప్రాంతంలో కూడా చేనేత వృత్తిని అభివృద్ధిచేసి తాము జీవనోపాధిపొందేలా ప్రభుత్వం పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. మరి ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# అద్దె భవనంలో కునారిల్లుతున్న హాస్టల్



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** మండల కేంద్రమైన అనంతసాగరంలోని బీసీ వసతి గృహం గత రెండు దశాబ్దాలు పైగా అద్దె భవనంలోనే కు నారిల్లుతోంది. వసతి భవనం కాలం చెల్లిన స్థితిలో ఉంటూ వర్షాకాలంలో విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తోంది. భవన స్లాబు దీనాస్థితిలో ఉంటూ ఎప్పుడు పైపెచ్చులు పడతాయో తెలియని భయానక పరిస్థితులు నెలకొని ఉన్నాయి. మరుగుదొడ్లు సైతం అద్వానంగా ఉన్నాయి. గతంలో వసతి గృహంలో 100 మంది కి పైగా విద్యార్థులు ఉండేవారు. ప్రస్తుతం కేవలం 22 మంది విద్యార్థులు మాత్రమే ఉంటున్నారు. జిల్లా అధికారులు 2016లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపాన గల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. పక్కా భవన నిర్మాణానికి పలుమార్లు ప్రతిపాదనలు జరిగినప్పటికీ అవి కార్యాచరణకు నోచుకోలేదు. ఇకనైనా పక్క భవన నిర్మాణానికి అధికారులు చొరవ చూపాలని విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన జరగాలని సర్వత్ర కోరుతున్నారు.

## ప్రతిభచూపిన 37మంది విద్యార్థులకు 3.17లక్షల “కంచి”పారితోషికాలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో, మండలంలో ఉన్నతపాఠశాలల్లో 2023౼24 విద్యాసంవత్సరంలో 10వతరగతి పరిక్షల్లో ప్రతిభచూపి అధికామార్కులు సాధించిన విద్యార్థినీ,విద్యార్థులకు శ్రీ సాంబశివచారిటబుల్‌ట్రస్ట్ చైర్మెన్, ప్రముఖ పారిశ్రామికవేత్త, ఈ ప్రాంతంలో నిత్యాన్నదానం, ఇంకా వివిద సామాజికసేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న కంచి పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ద్వారా నగదుపారితోషికాలను పెద్దఎత్తున అందజేశారు. స్తానిక త్రికోటేశ్వరకళ్యాణమండపంలో ఆదివారం .జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ పారితోషికాలను అందజేశారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లో మండలస్థాయి ప్రథమస్థానం పొందిన పి.భవాని(గురుకులపాఠశాల)కు 20వేలు, ద్వితియస్థానం పొందిన పి.సోనీ(ప్రభుత్వ ఉన్నత పాఠశాల), తృతియస్తానం పొందిన షేక్ హకీమ్‌సాదియా(బాలికోన్నతపాఠశాల)లకు 12500రూపాయలవంతున పంపిణీ చేశారు. ప్రవేటు పాఠశాలలకు చెందిన మండల స్తాయి ప్రథమస్థానం పొందిన సి.హెచ్.లేఖన(నలందస్కూల్)కు 20వేల రూపాయలు, ద్వితియస్థానం పొందిన షేక్ సమీనా(ప్రగతిస్కూల్)కు 15వేలరూపాయలు, తృతియస్థానం పొందిన ఆర్.జాహ్నవి(సెయింట్‌మేరీస్‌స్కూల్)కు 7500రూపాయలు, ఎన్.కల్పన(ప్రగతిస్కూల్)కు 7500రూపాయలును పరమేశ్వరరెడ్డి అందజేశారు. ప్రభుత్వ ఉన్నతపాఠశాలలవారీగా ప్రధమ,ద్వితియ,తృతియ స్థానాలు పొందిన ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులు కె.కృష్ణకు 10వేలు, మోహన్‌రాజ్‌షలీమ్‌కు 7500, కె.భానుశ్రీకి5వేలు, బాలికోన్నత పాఠశాలకు చెందిన బి.సాత్వికకు 9000, షేక్ ఫాషియాకు 9000, షేక్ సుహనాకు 4000, షేక్ జాసీన్‌కు 4000, వెస్ట్ ఉన్నతపాఠశాలకు చెందిన షేక్ సుహనాకు 10000, ఎల్‌ఆర్‌పల్లి ఉన్నతపాఠశాలకు చెందిన కె.నానికి 10000, కె.గోవర్ధనికి 7500, అప్పారావుపాళెం జెడ్పిహైస్కూల్‌కు చెందిన డి.షణ్ముఖప్రియకు 10వేలు, ఎస్.డి.షమీజాకు 6500, షేక్ హబీబున్నీసాకు 6500, బట్టేపాడు హైస్కూల్‌కు చెందిన ఎం.గాయత్రికి 3వేలు, కరటంపాడు హైస్కూల్‌కు చెందిన ఎం.ద్రాక్షాయణికి 10వేలు, జి.మేఘనకు 7500, ఎం.రాకేష్‌కు 5వేలు, మహిమలూరు ఉన్నతపాఠశాలకు చెందిన యు.గీతికకు 10వేలు, కె.హైమకు 7500, వి.వింధ్యసాయికి 5వేలు, మురుగుళ్ళ హైస్కూల్‌కు చెందిన టి.మమతకు 3వేలు, పేరారెడ్డిపల్లి హైస్కూల్‌కు చెందిన పి.వేదసరస్వతికి 10వేలు, వాసిలి హైస్కూలుకు చెందిన ఎం.మేఘనకు 10వేలు, ఎం.అంకయ్యకు 7500, ఆత్మకూరు గురుకుల పాఠశాలకు చెందిన పి.దీపికకు 10వేలు, సి.హెచ్.మంజుప్రియకు 7500, కె.శ్రీలక్ష్మికి 5వేలు, చెర్లోయడవల్లి హైస్కూలుకు చెందిన కె.రోహిత్‌కు 10వేలు, పి.గిరిధర్‌కు 7500, సి.హెచ్.నాగచైతన్యకు 5వేలురూపాయలవంతున కంచి పరమేశ్వరరెడ్డి పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సాంబశివచారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధులు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# “కంచి”ని సన్మానించిన పాఠశాల ప్రతినిధులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రముఖ పారిశ్రామికవేత్త,ఆత్మకూరు ప్రాంతంలో నిత్యాన్నదాత, ఇంకా అనేక సేవాకార్యక్రమాలు తమ సాంబశివచారిటబుల్ ట్రస్ట్‌ద్వారా స్వంత నిధులతో నిర్వహిస్తున్న ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డిని ఆదివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. స్థానిక త్రికోటేశ్వరకల్యాణమండపంలో పరమేశ్వరరెడ్డి తమ ట్రస్ట్ ద్వారా పట్టణంలో, మండలంలో పదవతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పెద్దఎత్తున నగదుపారితోషికాలను అందించారు. ఈసందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని అనంతలక్ష్మి ఆధ్వర్యంలో పరమేశ్వరరెడ్డిని శాలువాతో, జ్ఞాపికతో ఘనంగా సన్మానించి ఈకార్యక్రమం నిర్వమించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల పిడి తిరుపతయ్య, పేరెంట్స్‌కమిటీ చైర్మెన్ ఒంటేరు మల్లికార్జున, ఉపాధ్యాయుడు డాక్టర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





## పెద్దబ్బీపురంలో అక్రమంగా గ్రావెల్ తరలింపు

### గ్రామస్తుల సహకాంతో పట్టుకున్న పోలీసులు

అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ ఏఎస్పేట మండలం పెద్ద భీపురం గ్రామ చెరువు సమీపంలో ఉన్న కాలువ సైడ్ ఉన్న గ్రావెల్ ను అక్రమంగాతరలిస్తుండగా గ్రామస్తుల సహకారంతో స్థానిక పోలీసులు దాడులు నిర్వహించి పట్టుకున్నారు పెద్దబ్బీపురం గ్రామం నుండి ఆత్మకూరులోని ఓ లే అవుట్ కు ప్రోక్లైన్ పెట్టి టిప్పర్ల ద్వారా గ్రావెల్ తరలిస్తుండగా పోలీసులు దాడులు నిర్వహించి రెండు టిప్పర్లను ఏఎస్పేట స్టేషన్ కు తరలించారు అలాగే ప్రోక్లైన్ డ్రైవర్ పరారైనట్లు గ్రామస్తులు తెలిపారు

# ఆత్మకూరు నియోజకవర్గం

## కామ్రేడ్ డాక్టర్ చెర్లో.రమణారెడ్డి వర్ధంతి సభ



**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :**.కామ్రేడ్ డాక్టర్ చెర్లో.రమణారెడ్డి వర్ధంతి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని డాక్టర్ చెర్లో. రమణారెడ్డి భవన్ (సిపిఎం పార్టీ కార్యాలయం) లో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వర్ధంతి సభ నిర్వహించి చెర్లో.రమణారెడ్డి సేవల గురించి వక్తలు కీర్తించారు. ఈ సభలో ఎలక్ట్రోరల్ బాండ్స్ మరియు కార్పొరేట్ రాజకీయాలు అనే అంశం మీద చర్చించారు.రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాలు, రాజకీయ నేతలను కొనుగోలు చేసే కార్పొరేట్ రాజకీయాల గురించి వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు జిల్లా సిపిఎం పార్టీ నేతలు చంద్రా.రాజగోపాల్, ఎం మోహన్ రావు హాజరయ్యారు. వీరితోపాటు జిల్లా రైతు సంఘ నాయకులు లక్ష్మీపతి, ఆత్మకూరు సీపీఎం పార్టీ కార్యదర్శి డేవిడ్ రాజు, సిఐటియు నాయకులు ఆత్మకూరు నాగయ్య, శివప్రసాద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సందాని, నాయకుడు చెర్లో. సుబ్బరామిరెడ్డి మరియు సిపిఎం పార్టీ నేతలు, కార్యకర్తలు పార్టీ సానుభూతిపరులు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దబ్బీపురంలో యువకుడు పై దాడి



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** ఏ ఎస్ పేట మండలం పెద్దబ్బీపురం గ్రామానికి చెందిన చింతగుంట చంద్రారెడ్డి అనే యువకుడు పై అదే గ్రామానికి చెందిన నలుగురు కలసి శనివారం దాడి చేసి గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది వివరాలు ఇలా ఉన్నాయి ఇటీవలజరిగిన సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి కి మద్దతు తెలిపాడన్న నెపంతో చింత గుంట చంద్రారెడ్డి అనే యువకుడు ఇంటి నుంచి బజారు మీదుగా బంధువుల ఇంటికి వెళుతుండగా వైసీపీకి చెందిన ఆరుగు మీద కూర్చొని ఉన్న సూర నరసింహారెడ్డి సూర శేఖర్ రెడ్డి సూర కమ్మిరెడ్డి అల్లంపాటి కొండారెడ్డి లు కలసి చంద్రారెడ్డిని కింద పడేసి రాయితో ముఖం పైన కొట్టినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు ఈ మేరకు తీవ్రంగా గాయపడిన చంద్రారెడ్డి ని చికిత్స నిమిత్తంఆత్మకూరు వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

మర్రిపాడు మేజర్ న్యూస్: మర్రిపాడు మండలంలో ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనలో ప్రతి ఒక్కరూ పాటించాలని అలా పాటించని పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని స్థానిక ఎస్సై విశ్వనాథరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల కోడ్ జూన్ 6వ తేదీ వరకు అమలులో ఉంటుందని అప్పటివరకు నిబంధనలు కూడా అమల్లో ఉంటాయన్నారు. అందువలన మండలంలో ఎక్కడా కూడా ఉత్సవాలు గానీ ఊరేగింపులు చేయకూడదన్నారు. మండలంలో ఏ గ్రామంలోనైనా అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకుంటున్నాట్లయితే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. అందుకు సంబంధించి మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## అచ్చమాంబ ఆలయంలో పూజలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పొంగూరు మాలిచేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ప్రతి ఆదివారం నిర్వహించే ఈ ఆలయంలో పూజలకి భక్తులు ఎక్కువ సంఖ్యలో పాల్గొంటున్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# ఉదయగిరి నియోజకవర్గం

## జక్కా వెంకయ్య వర్ధంతి ని జయప్రదం చేయండి

### సిపిఎం నేత రావి మాల్యాద్రి



జలదంకి, మేజర్ న్యూస్ :-సీపీఎం సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే జక్కా వెంకయ్య 6. వ వర్ధంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి పిలుపునిచ్చారు. మండల సిపిఎం కార్యదర్శి వేళంగి ఆందోని బాబు ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ మండల కేంద్రమైన జలదంకలోని స్థానిక సిపిఎం కార్యాలయం సురే చెంచిరెడ్డి భవన్ లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా రావి మాల్యాద్రి మాట్లాడుతూ జక్కా వెంకయ్య భూస్వామిగా పుట్టి నిరుపేదల కోసం సామాన్యుడిగా జీవనం సాగించారని 70 ఏళ్ల ఆయన జీవితం పార్టీకే అంకితం చేశారన్నారు. బుచ్చి మండలం దామరమడుగుకు చెందిన జక్కా రమణారెడ్డి, శంకరమ్మలకు 1930 నవంబరు 3న ఆయన జన్మించారని, బుచ్చి హైస్కూల్లో ఎస్ఎస్ఎల్సీ చదివి 18 ఏళ్ల వయసులోనే కుటుంబ బాధ్యతలు చేపట్టి 1951 వరకు వ్యవసాయం చేశారని తెలిపారు. అప్పటికే నిషేధంలో వున్న ఆనాటి కమ్యూనిస్టు పార్టీకి నాయకుడిగా, గూఢచారిగా పని చేశారని గుర్తు చేశారు. పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే క్రమంలో పలు మార్లు జైలు జీవితం గడిపాడని, కుటుంబం ద్వారా ఆయన భాగానికి వచ్చిన వ్యవసాయ భూమిని సైతం పార్టీకే అంకితమిచ్చారన్నారు. పేదవాళ్లలో ఓ పేదవాడిగా ఉంటూ తనకు ఇబ్బందిగా తయారైన వెంకురెడ్డి పేరును చట్టబద్ధంగా తాలూకా కార్యాలయంలో చలానా కట్టి వెంకయ్యగా మార్చుకున్నారని తెలిపారు. సీపీఎం నాయకుడిగా ప్రజా సమస్యలకోసం ఎన్నో పోరాటాలు చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్లు, వ్యవసాయ భూములు సాధించారు. తొలిసారిగా 1951లో తెలంగాణా సాయుధ పోరాటం స్ఫూర్తి, డాక్టర్ జెట్టి శేషారెడ్డి ప్రోత్సాహంతో సీపీఎం సభ్యుడిగా చేరి 1953లో వ్యవసాయ కూలి పెంపుకోసం జరిగిన పోరాటానికి నాయకత్వం వహించారని, 1957 నుంచి 1964వరకు ఆ గ్రామ సర్పంచుగా గ్రామాభివృద్ధితోపాటు స్థానిక ప్రజలను చైతన్యవంతులను చేశారని అన్నారు. వర్ధంతి కార్యక్రమాన్ని మండలంలోని పార్టీ నాయకులు, సానుభూతిపరులు, రైతు సంఘాల నాయకులు, పార్టీ అభిమానులు పాల్గొని జయప్రదం చేయాలని రాయమాల్యాద్రి పిలుపునిచ్చారు.



నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని నరసింహకొండ శ్రీ వేదగిరి నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. అందులో భాగంగా ఆదివారం స్వామివారికి వైభవంగా పుష్ప యాగాన్ని నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమం సాగింది. ఆలయ కార్య నిర్వహణ అధికారి గిరి కృష్ణ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భాస్కరాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కాకర్ల సురేష్ గెలుపు ఖాయం..!!

### ఉదయగిరి నియోజకవర్గ బిజెపి

### కన్వీనర్ కదిరి వెంకట రంగారావు.

వింజమూరు మేజర్ న్యూస్ఉదయగిరి నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ. జనసేన .తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థి కాకర్ల సురేష్ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి.వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇద్దరు ఉమ్మడి అభ్యర్థుల గెలుపు ఖాయం. అని భారతీయ జనతా పార్టీ ఉదయగిరి నియోజకవర్గ కన్వీనర్ కదిరి వెంకట రంగారావు తెలిపారు ఆదివారం వింజమూరులో విలేకరులతో మాట్లాడుతూ ఉదయగిరి ప్రాంత అభివృద్ధికి బాటలు వేస్తూ గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గ ప్రజలకు దాహార్తిని తీరుస్తూ ప్రజల అవసరాలు అన్న క్యాంటీన్ .విద్య. వైద్యం .సదుపాయాలను ఉచితంగా సేవ చేసిన ఉదయగిరి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని ఆయన చేసిన సేవలను గుర్తించి ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు తమ అమూల్యమైన ఓటును కాకర్ల సురేష్ కి వేశారని ఇది నిజమైన ప్రజా విజయం



కాబోతుందని .ఉదయగిరి బిజెపి కన్వీనర్ కదిరి వెంకట రంగారావు పేర్కొన్నారు.

## కాలు కదిపితే నాట్యం చేయి కదిలితే నృత్యం



### చిన్నారి శశి స్మిత అద్భుత భరతనాట్యం

వింజమూరు మేజర్ న్యూస్అందరిలా బాల్యం నుంచి చదువులకే పరిమితం చేయ లేదు ఆ చిన్నారి తల్లిదండ్రులు. తరతరాల తెలుగు సంప్రదాయాన్ని కొనసాగించాలని వారి తలంపునకు తగినట్లుగా తమ కుమార్తె శశి స్మిత భరతనాట్యం పై ఆసక్తి పెంచుకొని అందులో రాణిస్తుంది పిట్ట కొంచెం కూత ఘనం అను సామెతగా తన నాట్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరిస్తుంది వింజమూరు లో నివాసముంటున్న గువ్వల రవీంద్రారెడ్డి సుజాత దంపతులకు ఆధ్యాత్మిక చింతన ఆచార వ్యవహారాలు సంప్రదాయాలు అంటే ఎంతో గౌరవంగా ఉండేవారు వృత్తిరీత్యా చిరు వ్యాపారి అయినా రవీంద్రారెడ్డి బాల్యం నుండి కుమార్తె శశి స్మిత ను ఉన్నత చదువులు చదివించాలని ఆలోచనతో పాటు తెలుగు సంస్కృతి చిహ్నమైన భరతనాట్యంలో శిక్షణ ఇప్పించాలని భావించారు దీనికి అనుగుణంగా వింజమూరులోనే నాట్య గురువు దగ్గర శిక్షణ ఇప్పించారు

ప్రస్తుతం ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న శశి స్మిత తన నాలుగవ ఏట నుండి శిక్షణను తీసుకోవడం ప్రారంభించింది అంకిత భావంతో అకుంఠిత దీక్షతో స్థానిక గురువు శివశంకర్ మాస్టర్ వద్ద శిక్షణ పొందుతున్నారు లయబద్ధంగా కదిలే పాదాలు శిల్ప సదృశ్యం అన్న దేహ భంగిమలు ముఖంలో పలికించే హావభావాలతో నాట్య ప్రదర్శనలో ప్రతిభను చాటుతున్నారు ఫలితంగా ఇప్పటికే అనేక ప్రాంతాలలో నిర్వహించిన ప్రదర్శనలో ఆహుతులను అలరింపజేసింది స్థానికంగా జరిగే వేడుకలకు తిరునాళ్లకు జరిగే కార్యక్రమాలలో తన ప్రదర్శనను ఇచ్చి ఆహుతులమన్ననలను పొందింది విజయవాడ ప్రభుత్వ కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశం సందర్భంగా హామీ ఇచ్చిన ప్రదర్శనకు ప్రభుత్వ పెద్దలు అధికారులు సైతం ఆశ్చర్యపోయారు ఇంత చిన్న వయసులోనే అద్భుత నటనను ప్రదర్శించి భవిష్యత్తులో ఎంతో ఉన్నతమైన స్థానాన్ని పొందగలదని వారి ఆశీస్సులు పొందింది అదే విధంగా నగరిలో ఓ కార్యక్రమంలో మంత్రి రోజా సమక్షంలో భరతనాట్య ప్రదర్శనను ఇచ్చే ఆమె అభినందనలతో పాటు పలువురి అధికారుల ప్రశంసలను పొందింది అదేవిధంగా తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని తన ప్రదర్శనతో ఆహుతులతో పాటు ప్రత్యక్ష దైవమైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారి యొక్క ఆశీస్సులను పొందగలిగింది అలాగే శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఒక సందర్భంలో కడప జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లింకండేశ్వర స్వామి వారి సన్నిధిలో తన నాట్య ప్రదర్శనలో ఇచ్చి ప్రేక్షకులతో పాటు స్వామివారి ఆశీస్సులు కూడా పొందగలిగింది చిన్నారి తన పరిసర ప్రాంతాలలోనే కాకుండా తన తల్లిదండ్రుల ప్రోత్సాహంతో సుదూర ప్రాంతాలకు కూడా వెళ్లి ప్రదర్శనలిచ్చి తన అద్భుత నైపుణ్యాన్ని ప్రదర్శించింది చిన్నారి శశి స్మిత భవిష్యత్తులో మరి ఎంతో ఉన్నతంగా ఎదిగి భరతనాట్యానికి కొత్త ఊపిరి తెచ్చే విధంగా ఎదగాలని ఆశిద్దాం

## దివ్య ఔషధయి కొబ్బరి బొండం

వింజమూరు మేజర్ న్యూస్వేసవి తాపానికి విరుగుడు అనగానే ముందుగా గుర్తుకొచ్చేది కొబ్బరి బొండం ఆ కొబ్బరినీళ్ళలో నీరసం నిస్సత్తువ తలనొప్పి వికారం వేడి చేయడం అరికాళ్ళ మంటలు ఇలా ఎన్నో వ్యాధులకు దివ్య ఔషధంగా కొబ్బరి బొండం పనిచేస్తుంది

కొబ్బరి నీళ్లలో ప్రోటీన్లు పీచు పదార్థాలు చక్కెర క్యాల్షియం పొటాషియం మెగ్నీషియం సోడియం భాస్వరం మొదలైన పదార్థాలు ఉన్నందున శరీరానికి అవసరమైన పోషకాలు అన్ని అందుతాయి

కొబ్బరి నీళ్లు తాగడం వల్ల వెంటనే శక్తి వస్తుంది రోగనిరోధక శక్తి పెరుగుతుంది మూత్రపిండాల్లో ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి రాళ్లు ఏర్పడే అవకాశం తగ్గుతుంది కొబ్బరి నీళ్లలో ఉండే ఖనిజాలు యాంటీ ఆక్సిడెంట్లు శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి కండరాల పనితీరు మెరుగవుతుంది ఎముకలు దంతాలు పటిష్టంగా ఉంటాయి జీర్ణక్రియ సజావుగా సాగుతుంది ఊపకాయం రాదు డీహైడ్రేషన్ సమస్య తలెత్తదు చర్మం పొడి బారదు కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది రక్తంలో చక్కెర స్థాయి క్రమబద్ధంగా ఉంటుంది రక్తపోటు అదుపులో



ఉంటుంది గుండె జబ్బులు వచ్చే అవకాశం తగ్గుతుంది అన్నింటిని మించి ఒత్తిడి ఆందోళన తగ్గుతాయి తీయటి కొబ్బరి నీళ్లను ఎక్కువ మంది అలాగే తాగుతారు భిన్నమైన రుచి కావాలనుకునే వాళ్ళు పళ్ళ రసాలు లేదా నిమ్మరసం కలిపి తాగవచ్చు కొబ్బరినీళ్ళతో అనేక ప్రయోజనాలు ఉన్నాయి

## వైభవంగా సీతారాముల వసంతోత్సవం

ఉదయగిరి మేజర్ న్యూస్ : మండలంలోని ఆర్లపడియ గ్రామంలో శ్రీసీతారాముల ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన ఆదివారం స్వామివార్ల వసంతోత్సవాన్ని వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు స్వామివార్లకు విశేష పూజలు, అభిషేకాలు, ఆలంకరణలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించి కల్యాణ వేదికకు స్వామివార్లను తరలించి శాస్త్రోక్తంగా కల్యాణతంతును నిర్వహించారు. అనంతరం పర్వీటా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారికి కాయాకర్పూర నైవేద్యాలు సమర్పించి మొక లు తీర్చుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు

# కావలి నియోజకవర్గం

## సక్షం ఆధ్వర్యంలో సంత్ సూరదాస్ జయంతి



**కావలి మేజర్ న్యూస్:**అంధులకు, దివ్యాంగులకు సంత్ సూరదాస్ ఆదర్శప్రాయుడని సామాజిక సమరసత ఫౌండేషన్ జిల్లా కన్వీనర్ కొమ్మిశెట్టి కార్తికేయ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక ఆర్. యస్. యస్ కార్యాలయంలో జాతీయ దివ్యాంగుల సంస్థ సక్షం ఆధ్వర్యంలో సంత్ సూరదాస్ జయంతి నిర్వహించారు. సక్షం కావలి డివిజన్ కన్వీనర్ మంగళగిరి వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కార్తికేయ మాట్లాడుతూ, పుట్టుగుడ్డివాడైన సూరదాస్ సంగీత సాహిత్య రంగాలకు, భక్తి ఉద్యమానికి ఎనలేని సేవలందించరని అన్నారు. ఈ కార్యక్రమంలో సక్షం జిల్లా కార్యవర్గసభ్యులు చెనికల భాస్కర్, తిరుపతిస్వామి, నరసింహ, శ్రీను, అమరావతి కృష్ణ, ఆర్యవైశ్య ప్రముఖులు నేరెళ్ల సుధారాణి, కామాక్షి, హేమలత, బివి లక్ష్మి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, కొండలరావు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. దివ్యంగులకు స్టీల్ సామాగ్రి పంపిణి చేసారు.

## కార్డెన్ సెర్చ్ లో 10 మోటారు సైకిల్ లు, ఒక ఆటో స్వాధీనం.



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలం అరవపాలెంలో కావలి రూరల్ సిఐ బి. నాగభూషణం అధ్యర్యంలో బిట్రగుంట ఎస్సై బోజ్యా నాయక్ మరియు బిట్రగుంట అల్లూరు, దగదర్తి సిబ్బంది తో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వేలువడుతున్న నేపథ్యంలో మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అనే కోణంలో మండలంలోని మరి ప్రాంతాలలో పోలీసులు ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా ఈ సెర్చ్ నిర్వహించారు.ఈ సర్చ్ లో సరిఅయిన పాత్రలు లేని 10 మోటారు సైకిల్ లు, ఒక ఆటో స్వాధీనం చేసుకున్నారు.

# బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులకు సన్మానం.





**బోగోలు మేజర్ న్యూస్:**–జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో మాజీ సైనికులకు సన్మాన కార్యక్రమం నిర్వహించిన బిట్రగుంట వాకర్ అసోసియేషన్ సభ్యులు. బోగోలు మండలం బిట్రగుంట రైల్వే క్రీడా మైదానంలో బిట్రగుంట లో జన్మించి దేశానికి సేవలందించిన ఆర్మీ సైనికులకు అమరులైన సైనికుల కుటుంబాలకు సన్మానం నిర్వహించారు బిట్రగుంట వాకర్ అసోసియేషన్ సభ్యులు. బిట్రగుంట లో పుట్టి పెరిగి దేశానికి సేవ చేయాలనే దృఢ సంకల్పంతో దేశం కోసం ప్రాణాలను సైతం లెక్క చేయక సరిహద్దులలో విధులు నిర్వహించిన సైనికులకు వారి కుటుంబాలకు బిట్రగుంట వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు స్పర్జన్ రాజ్ వారి సభ్యులు సన్మానం నిర్వహించారు. సైనికులు మాట్లాడుతూ దేశానికి సేవ చేసే భాగ్యం తమకు దొరికినందుకు ఎంతో గర్విస్తున్నామని నేటి యువత కూడా దేశానికి సేవ చేసేందుకు త్రివిధ దళాలలో చేరి దేశానికి దేశ ప్రజలకు తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు సాల్మన్ రాజ్, ఏనుగుల విజయ ప్రతాప్ రెడ్డి, పసుపులేటి నారాయణ, కే సుబ్బారావు,కిరణ్, మాజీ సైనికుల కుటుంబ సభ్యులు, వాకర్స్ సభ్యులు జీవన్, సత్యం, మాజీ అధ్యక్షులు నూకసాని శ్రీనివాసులు, మాజీ అధ్యక్షులు కుందుర్తి శ్రీనివాసులు, బాపూజీ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సిఎస్ దురాగతాలపై సిబిఐ విచారణ జరపాలి.

## అసైన్డ్ చట్టాన్ని కాపాడాలి. బీజేపీరాష్ట్ర అధికారప్రతినిధి ఆర్. డి. విల్సన్.



**కావలి మేజర్ న్యూస్:** దళిత కార్పొరేషన్ల రద్దుకు, నరేంద్ర మోడీ ఢిల్లీ నుంచి పంపించే దళితుల నిధులు డైవర్ట్ కావడానికి పూర్తి బాధ్యత సిఎస్ జవహర్ రెడ్డి భరించాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిజెపి అధికార ప్రతినిధి ఆర్డీవిల్సన్ ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో ఎస్ఆర్ శంకరన్, కాకి మాధవరావు, సుజాత రావు వంటి అధికారులు కష్టపడి రూపొందించిన అసైన్డ్ చట్టం రద్దు వెనక కారకుడు జవహర్ రెడ్డి అని విల్సన్ అన్నారు. జవహర్ రెడ్డి ని సస్పెండ్ చేసి సిబిఐ విచారణ జరపాలన్నారు. ముఖ్యమంత్రి తప్పు చేసినా సరైన మార్గదర్శకత్వం వహించాల్సిన చీఫ్ సెక్రటరీ దళితుల పట్ల వ్యవహరించిన వైఖరి అగ్రకుల అహంభావాన్ని తెలియజేస్తుందని విల్సన్ దుయ్య బట్టారు. దళితుల జీవితాల్లో మార్పు రావడానికి ఉపకరించే భూమి కొనుగోలు పథకం, పండ్ల తోటలు పెంపకం, నర్సరీ ఏర్పాట్లు లిడ్ క్యాప్ ద్వారా చర్మకారులకు ఉపకరించే అనేక పథకాలు రద్దుకు జగన్మోహన్ రెడ్డి ఎంత కారకుడో సిఎస్ జవహర్ రెడ్డి కూడా అంతే కాకూడని జవహర్ రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేసి విచారణ జరపాలన్నారు. దళితుల భూమి మరి ఎవరికి దక్కకుండా పటిష్టమైన అసైన్ చట్టం తీసుకొస్తే దాన్ని తుంగలో తొక్కడానికి జవహర్ రెడ్డి కూడా ఒక కారకుడు అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ పథకాలు రద్దు పై గత ఐదేళ్లుగా పోరాటం చేస్తున్న చీఫ్ సెక్రటరీకి చీమకుట్టినట్టు కూడా లేకపోవడం దళిత వ్యతిరేక భావజాలమే ఉన్నారు . బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లో దళిత గిరిజన బలహీన వర్గాల విద్యార్థులకు విద్య కు అవకాశం కల్పించలేకపోవడం దగ్గర నుంచి,దళిత విద్యార్థులకు విదేశాలకు వెళ్లే అవకాశాన్ని కూడా గండి కొ ట్టింది జవహరే అన్నారు.

వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో తాను తీసుకొచ్చిన దళిత పారిశ్రామిక విధానానికి కూడా తూట్లు పొడిచింది జగన్ జవహార్ రెడ్డి లేనన్నారు. దళితులైన డాక్టర్ సుధాకర్ నుండి, మాస్క్ పెట్టుకోలేదని కొట్టి చంపేసిన కిరణ్ వరకూ దళితులేనని ఏనాడు వాళ్ళ కుటుంబాల్ని అటు జగన్ రెడ్డి గాని ఇటు జవహార్ రెడ్డి సందర్శించలేదని పై ఇద్దరి పైన అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. దళితుడిని సుబ్రమణ్యాన్ని హత్య చేసిన అనంతబాబుని జగన్ రెడ్డి వెంటేసుకొని తిరుగుతుంటే అది తప్పని ఏ రోజు జవహార్ రెడ్డి సూచించలేదని, రాజ్యాంగపరంగా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన సూచనలు ఏమి ఆయన ఇవ్వలేదన్నారు. శిరోమండనం సంఘటనలో వరప్రసాద్ కి మద్దతుగా రాష్ట్రపతి నుండి ఆదేశాలు వచ్చినా జవహర్ రెడ్డి అమలు చేయలేదన్నారు. జవార్హార్ రెడ్డి దురాగతాలపై బిజెపి అంతర్గత చర్చల్లో తాను చర్చిస్తానని ఈ మేరకు ప్రధాని కూడా లేఖ రాస్తానని అన్నారు. స్పెషల్ డ్రైవ్ చేపట్టాలి గత ఐదేళ్లుగా అనేక అవకాశాలు కోల్పోయిన ఆంధ్రప్రదేశ్లోని దళిత, గిరిజన బహుజనులకు ప్రత్యేక ప్యాకేజీ అమలు చేయాల్సి ఉందన్నారు. గతంలో అమలు చేసిన భూమి కొనుగోలు పథకం నుండి వాహనాల పంపిణీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా అమలు చేయాలన్నారు.

**నమ్మి మోస పోయినవాలెంటర్లు**

జగన్ ప్రభుత్వాన్ని నమ్మి వాలంటీర్లుగా పనిచేసిన చాలా మంది బడుగు వర్గాల యువత తో రాజీనామా చేయించిన జగన్ వైఖరి దారుణమని రాబోయే ప్రభుత్వాలు వాలంటరీగా పని చేసిన వారి జీవితాల్ని కాపాడాలి అన్నారు.

# మతిమెరుపు - హాస్య కథ

**నెల్లూరు(మేజర్ న్యూస్ )** ఉదయాన్నే మార్నింగ్ వాక్ కి వెళ్లి, ఇంటికి తిరిగి వచ్చిన మకతికరావుకి, తాళం వేసి ఉన్న ఇల్లు దర్శనమిచ్చింది.ఈ సమయంలో, తన భార్య తిమ్మక్క ఎక్కడికి వెళ్లి ఉంటుంది చెప్మా? అనుకుని ఫోన్ చేయడానికి జేబులో చెయ్యి పెట్టిన మకతికరావుకి జేబు ఖాళీగా ఉన్నట్టు తోచింది. వెంటనే ఓ సారి చెవిని ఘాట్టిగా కీ ఇచ్చినట్లు, మెలిపెట్టుకోగానే అతని మతి మరుపు బుర్రకు రెండు రోజుల క్రితం జరిగిన సంఘటన మెరుపులా జ్ఞాపకం వచ్చింది.నిజానికి మకతికరావు అసలు పేరు మంచికంటి త్రివిక్రమ రావు. ఇతని మతిమరుపు చేష్టలను, తికమక పనులను చూసిన ఇతని మిత్ర బృందం అతని పూర్తి పేరును సింపుల్ గా మకతికరావు అని మార్చేసారు. అదిగో, అప్పటినుండి ఆ పేరుతో చలామణి అయిపోతున్నాడు.

రెండు రోజుల క్రితం.....కూరగాయలు తేవడానికి మార్కెట్ కు వెళ్ళేడు మకతికరావు. ఈ లోగా, ఇతని పక్కన నిలబడి..."అంకుల్, నేను ఎవరో గుర్తున్నానా ?""" అని అడిగాడు ఓ కుర్రాడు. అప్పటికే రెండు సార్లు చెవికి కీ ఇచ్చుకున్నా , ఆ కుర్రాడు ఎవరో గుర్తు రాకపోవడంతో..లేదమ్మా, గుర్తు రావడం లేదు.అన్నాడు.నాకు కావలసింది కూడా అదే అంకుల్. అయ్యో, నేను మీ ఫ్రెండ్ అప్పారావు గారి అబ్బాయినండీ. సరే, మా నాన్న గారి ఫోన్ నెంబర్ ఇస్తాను. సేవ్ చేసుకోండి.ఔనా...? సరే కానీనాకు ఎలా సేవ్ చెయ్యలో తెలియ దయ్యా, ఇదిగో నువ్వే సేవ్ చెయ్యి నా ఫోన్ లో" అంటూ ఫోన్ అందించేడు మకతికరావు. అంకుల్, నాన్న నెంబర్ సేవ్ చేసా. తీసుకోండి" అంటూ ఫోన్ తిరిగి ఇచ్చేడు.భలేవాడివయ్యా... ! మరి నా నెంబర్ నీ ఫోన్లో సేవ్ చేసుకోవా ?" అంటూ తన ఫోన్ మళ్ళీ ఇచ్చాడు మకతికరావు, తన తెలివికి మురిసిపోతూ.మరచిపోయాను అంకుల్. సారీ...అంటూ మకతికరావు ఫోన్ ని మళ్లీ తీసుకున్నాడు.ఏం బాబూ, నా నెంబర్ సేవ్ చేసు కున్నావా... ?అడిగాడు.సేవ్ చేసుకున్నా అంకుల్, మీ నెంబరూ, ఫోనూ కూడా !" అంటూ ఆ ఫోన్ తీసుకుని, అక్కడి నుండి ఉడాయించాడు ఆ కుర్రాడు, ఏం జరిగింది అన్న తికమకలో మకతికరావు ఇంకా కొట్టు మిట్లాడుతుండగా..... !ఫోన్ పోయిందన్న సంగతి జ్ఞాపకం రాగానే, ఇంక తన భార్య జాడ తెలియాలంటే పోలీసు రిపోర్టు ఇవ్వడమే మంచిది అని నిర్ణయించుకుని, స్టేషన్ వైపు నడవసాగేడు మకతికరావు.స్టేషన్లో ప్రవేశించగానే, ఎదురుపడ్డ ఓ ప్లీడరు గారితో,సార్, మా ఆవిడ కనబడటం లేదు" అన్నాడు కంట నీళు ్ళ పెట్టుకుంటూ.అయ్యో, అలాగా ! పోనీ ఎవరైనా కళ్ల డాక్టరు కి చూపించుకోలేక పోయారా..?కనబడటం లేదు అంటున్నది కంటి పవర్ గురించి కాదు సార్, ఇంటి పవర్ గురించి.ఔనా... ? సరే ఏ ఊర్లో మిస్ అయ్యింది ? ఎప్పుడు అయ్యింది...?ఇక్కడే... ఈ ఉదయం" చెవి కీ ఇచ్చు కుంటూ చెప్పేడు మకతికరావు.సరే, లోపలికి వెళ్లి, కంప్లైంట్ ఇచ్చి రండి." అని చెప్పి పంపించాడు.కొంచెం లోపలికి వెళ్ళగానే..దయచేసి వినండి. తిరుపతి వెళ్ళవలసిన గోవిందా ఎక్స్ ప్రెస్ మరికొద్ది రోజుల్లో...ఏదోప్లాట్ ఫారం మీదకి వచ్చే అవకాశం కలదు.ఆ ప్రకటన విన్న మకతికరావు, వెంటనే ఎంక్వయిరీ వద్దకు వచ్చి,ఏంటండీ, మరీ ధారుణం. ఆ అనౌన్సర్ ఎవరో నాకంటే మతిమరుపు వారిలా ఉన్నారు. లేకపోతే, మరి కొద్ది రోజుల్లో అంటారేమిటి ? ఎన్ని రోజుల్లో వస్తుందో స్పష్టంగా చెప్పకుండా....? అడిగాడు.సారీ సార్.. మా వాడు లెక్కల్లో కొద్దిగా వీక్. గంటల్లో అనబోయి రోజుల్లో అన్నాడు.చెప్పాడు ఎంక్వయిరీ క్లర్క్.కొద్దిగా ఏంటండీ బాబూ ! చాలా వీక్. అంతే కాదు, పాపం కొంచెం నత్తి కూడా ఉందేమో... ? ఏడో అనబోయి ఏదో అంటున్నాడు.అది మటుకు కరెక్టే నండోయ్. ఏ ప్లాట్ ఫారం మీదకు వస్తుందో తెలియదు కాబట్టి అలా అన్నాడు. సరే ఇంతకీ మీకు ఏ సమాచారం కావాలి..?ఆ జ్ఞాపకం వచ్చింది. మా ఆవిడ కనబడటం లేదు" అన్నాడు చెవికి కీ ఇచ్చుకుంటూ.ఔనా... ? మీరు అదృష్టవంతులు. ఇంతకీ ఎప్పటినుంచి కనబడటం లేదు...?అడిగాడు ఎంక్వయిరీ క్లర్క్.మొత్తం జరిగిన



సంఘటన అంతా చెప్పాడు మకతికరావు చెవి మెలిపెట్టుకుంటూ...స్టేషన్ బయటికి రాబోతున్న మకతికరావుకి, ముందు కనబడిన ప్లీడరు గారు కనబడి,ఏంటి సార్...? కంప్లైంట్ ఇచ్చారా... ? అని అడిగాడు.తీసుకోలేదు సార్. ఇది రైల్వే స్టేషన్ ట కదా ! పోలీసు స్టేషన్ కు వెళ్ళమంటున్నారు. ప్లీడరు గారూ, మీరు కూడా కొంచెం నాతో రండి సార్, పోలీసు స్టేషన్ కు బతిమాలేడు.భలేవారండి బాబూ ! నేను ప్లీడరు ను కాను. ఇక్కడ టీసీ ని"ఔనా...?మరి, ఆ తెల్లబట్టలు , నల్లకోటూ....?ఏం ఆ బట్టలు వేసుకున్న వాళ్ళంతా ప్లీడరు లేనా...?సరే కానీ, పోలీసు స్టేషన్ కి వెళ్ళాలంటే ఎలా వెళ్ళాలో, పోనీ అదైనా చెప్పండి.హాసింపుల్. స్టేషన్ బయటికి వెళ్లి, ఎవరి జేబు అయినా కొట్టేయండీ. వాళ్ళే తీసుకుని పోతారు స్టేషన్ కి.అలా కాదు సార్, కొంచెం అడ్రసు చెప్పి పుణ్యం కట్టుకోండి.ఓ పని చెయ్యండి. బయటికి వెళ్లి, ఆగ్నేయం వైపుగా వంద మీటర్లు వెళ్లి, అక్కడ నుండి ఈశాన్యంగా పది అడుగులు వేసి, తిరిగి తూర్పు వైపు ....

అర్థమైంది సార్. "" అని చెవికి కీ ఇచ్చుకుంటూ బయటికి నడిచాడు మకతికరావు.

ఆయన ఇచ్చిన దిక్కు(మాలిన)లెక్కల ప్రకారం స్టేషన్ కు చేరుకున్నాడు మకతికరావు. అక్కడ ఉన్న అధికారితోసార్, మా ఆవిడ కనబడటం లేదు.అన్నాడు కొంచెం బాధగా . ఔనా...? మరి ఆ వార్తను అలా ఏడుస్తూ చెబుతావేం ?" తన భార్యను తలచు కుంటూ అడిగాడు అధికారి.చెవి కీ ఇచ్చుకుంటూ, పొద్దుటినుంచీ జరిగిన విషయాలన్నీ చెప్పి, సార్, ఎలాగైనా మీరే మా కొంప నిలబెట్టాలి" బతిమాలుతూ అడిగాడు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## కోడి పందెం స్థావరాలపై పోలీసుల దాడి.



**తోటపల్లి గూడూరు మేజర్ న్యూస్:** తోటపల్లి గూడూరు మండల లోని మండపం పంచాయతీ పరిధిలోని గొల్లపాలెం వద్ద గల జామాయిల్ తోటల్లో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో తోటపల్లిగూడూరు ఎస్ఐ జంపాని కుమార్ తన సిబ్బందితో కోడి పందెం స్థావరాలపై దాడి చేసి నలుగు వ్యక్తులని అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి 3460 రూపాయల నగదు మూడు కోళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జూన్ 1 నుండి 5వ తేదీ వరకు తిరుమలలో హనుమజ్జయంతి ఉత్సవాలు

### - ఆకాశగంగ అంజనా దేవి - బాలాంజనేయ స్వామివారికి ప్రత్యేక అభిషేకం

### - జాపాలి తీర్థం వద్ద హనుమాన్ చాలీసా యొక్క సామూహిక పఠనం



**నెల్లూరు (మేజర్ న్యూస్ )**జూన్ 1 నుంచి 5వ తేదీ వరకు అంజనాద్రి ఆకాశ గంగ ఆలయం, జపాలి తీర్థంలో హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఈ ఐదు రోజులు పాటు ఆకాశ గంగలో శ్రీ బాలాంజనేయ స్వామి, శ్రీ అంజనాదేవికి ప్రత్యేక అభిషేకం నిర్వహించడంతోపాటు జపాలి తీర్థంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించేందుకు టీటీడీ అన్ని ఏర్పాట్లు చేస్తోంది.

**ఆకాశ గంగలోని అంజనాద్రి ఆంజనేయ ఆలయంలో....**

హనుమత్ జయంతి సందర్భంగా ఆకాశ గంగలోని శ్రీ అంజనాదేవి- శ్రీ బాలాంజనేయ స్వామి ఆలయంలో ఈ ఐదు రోజుల పాటు ఉదయం 8.30 నుండి 10 గంటల వరకు అభిషేకం చేయనున్నారు. మొదటి రోజు జూన్ 1న మల్లెపూలు, జూన్ 2న తమలపాకులు, జూన్ 3న ఎర్ర గన్నేరు మరియు కనకాంబరం, జూన్ 4న చామంతి మరియు చివరి రోజైన జూన్ 5న సింధూరంతో అభిషేకం చేస్తారు.

వేద పండితులచే శ్రీ ఆంజనేయ సహస్ర నామార్చన, మంత్రోచ్ఛరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహిస్తారు. ఉదయం 10 గంటలకు ఆకాశ గంగ వద్ద శ్రీ ఆంజనేయ జన్మ వృత్తాంతంపై ప్రవచన కార్యక్రమం ఉంటుంది.

**జపాలిలో....**

ప్రతిరోజూ మధ్యాహ్నం 2 నుండి 3 గంటల మధ్య దాస సాహిత్య ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా యొక్క సామూహిక పారాయణం నిర్వహించనున్నారు. జూన్ 1న హరికథ, జూన్ 2 న అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే సంకీర్తనలు, జూన్ 3న పురంధర దాస సంకీర్తనలు, జూన్ 4న హిందూ ధర్మ ప్రచార పరిషత్ వారిచే భజన, జూన్ 5న అన్నమాచార్య ప్రాజెక్ట్ కళాకారులచే హరికథ గానం నిర్వహిస్తారు.

ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల మధ్య ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులచే నృత్య కార్యక్రమాలు ఉంటాయి.

**నాద నీరాజనం వేదికపై....**

నాద నీరాజనం వేదికపై ప్రతి రోజు మధ్యాహ్నం 3 నుండి 4 గంటల మధ్య శ్రీ హనుమన్ జననం మరియు శ్రీ హనుమంతునికి సంబంధించిన ఇతర ఆసక్తికరమైన అంశాలపై ప్రముఖ వేద పండితులచే ప్రవచన కార్యక్రమం నిర్వహించనున్నారు.

# సామాజికసేవలు సంతృప్తికరం







## విద్యార్థుల ప్రోత్సాహకం సంతోషదాయకం

### -నాణ్యమైన విద్యతో ఉజ్వలభవిష్యత్తు తథ్యం

### -సేవా భాగ్యం దైవసంకల్పం

### -అందరి సహకారం అభినందనీయం

### -ప్రముఖదాత "కంచి"

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** సమాజంలో తాను చేస్తున్న సేవలు అత్యంత సంతృప్తికరమని, ప్రతిభా విద్యార్థులను ప్రోత్సహించడం సంతోషదాయకంగా ఉందని, నాణ్యమైన విద్యతో ఉజ్వలభవిష్యత్తు తథ్యమని, ఆత్మకూరు ప్రాంతంలో తాను అందిస్తున్న సామాజిక సేవలు దేవుడిచ్చిన వరమని, తాను చేస్తున్న సేవా కార్యక్రమాల విజయవంతానికి అన్నివర్గాల సహకారం మరువలేనదని, అభినందనీయమని ప్రముఖ పారిశ్రామికవేత్త, నిత్యాన్నదాత, పలు సేవాకార్యక్రమాలు అందిస్తున్న శ్రీ సాంబశివచారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ కంచి పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆత్మకూరులోని త్రికోటేశ్వర కళ్యాణమండపంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో పట్టణంలో, మండలంలో ఉన్నత పాఠశాలల్లో పదవతరగతి పరిక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థినీ,విద్యార్థులకు నగదుపారితోషిక పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలుగుభారతిసేవాసమితి ప్రతినిధి జి.రామిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో నగదుపారితోషికప్రదాత, నిత్యాన్నదాత కంచి పరమేశ్వరరెడ్డి ప్రసంగిస్తూ తన జన్మస్థలమైన ఆత్మకూరులో తనవంతుగా ప్రజలకు సేవలందించాలన్న తలంపుతో తమ మిత్రులు, వివిద ప్రజాసంఘాల ప్రతినిధుల సలహాలతో 14నెలల క్రితం స్తానిక జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో రోజుకు 600నుండి700మందికి రుచికరమైన భోజనం సమకూర్చే నిత్యాన్నదాన కార్యక్రమం చేపట్టి అందరి సహకారంతో విజయవంతంగా కొనసాగిస్తున్నానని, అందుకు 60లక్షల రూపాయలతో శాశ్వత భవనాన్ని కూడా నిర్మించానని, హాస్పిటల్‌లో రోగులు, బంధువులు ఇబ్బందిపడుతున్న పరిస్థితి గమనించి ఈకార్యక్రమం చేపట్టానని, దాంతోపాటు ఆత్మకూరు మున్సిపల్ పరిధిలో ఎవరైనా మీతిచెందితే ఆకుటుంబానికి 10వేల రూపాయలవంతున అందజేస్తున్నానని, ఒక కైలాసరథాన్ని, ఐదు శీతలశవపేటికలను కూడా సమకూర్చానని, అన్నివర్గాల వారికి ఈ సేవలందిస్తున్న తాను పదవతరగతిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు తనవంతుగా నగదుపారితోషికాన్ని అందించి ప్రోత్సహించేలా నిర్ణయించి నేడు 37మందికి 3,17,500రూపాయల నగదును అందజేశానని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. తమ సేవా కార్యక్రమాలకు స్థానిక ప్రముఖులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు కె.వి.శేషారెడ్డి నిర్వహణా బాధ్యతలు స్వీకరించడం, తెలుగుభారతిసేవాసమితి, ఇతర సంఘాల సహకారం అమోఘమని, దాంతోనే విజయవంతంగా చేయగలుగుతున్నామని పరమేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వ, ప్రవేటు ఉన్నత పాఠశాలలకు చెందిన మండల ప్రథమ,ద్వితియ,తీతియ స్థానాలు పొందిన విద్యార్థులకు 20వేలు, 15వేలు,12500రూపాయల నగదును అందజేశారు. పట్టణంలోని ,మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన ప్రతిభ చూపిన విద్యార్థులకు 10,000, 9000, 5000రూపాయలవంతున కంచి అందజేశారు. ఆ విద్యార్థులు అభ్యశించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్లను కూడా కంచి శాలువాలతో సన్మానించి అభినందించారు.విద్యార్థులు ఈ ప్రోత్సాహాన్ని స్పూర్తిగా తీసుకోవాలని, నాణ్యమైన ఉన్నతమైన విద్యపొందితే ఉపాధి, గుర్తింపు, గౌరవం, రాణింపు పొందగలరని, సామాజికసేవలందించగలరని కంచి పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో తెలుగుభారతి సేవాసమితి ప్రతినిధులు ఎస్.వి.రమణయ్య, వెలిశెట్టి నారాయణరావు, ఏ.గోవిందరెడ్డి, కె.అపర్ణ, ఆపస్ జిల్లా ప్రధానకార్యదర్శి పట్నం అనీల్‌కుమార్, ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు అల్లంపాటి సురేంద్రరెడ్డి, యుటిఎఫ్ జిల్లా నాయకులు శివకుమార్, సామాజికసేవా కార్యకర్త కుడుముల సుధాకర్‌రెడ్డి, ప్రవేటు విద్యాసంస్థల కరస్పాండెంట్లు ఇ.భాస్కరరెడ్డి, ఎస్.రామ్మోహన్‌రెడ్డి, టి.సి.వి.సుబ్బయ్య, పలువురు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రసంగిస్తూ ఆత్మకూరు ప్రాంతంలో సేవానిరతితో కంచి పరమేశ్వరరెడ్డి అందిస్తున్న సామాజికసేవా కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరమైనవని, అన్నివర్గాలను ఆదుకునేవని పేర్కొంటూ ఆయన సేవలను కొనియడారు. ఈకార్యక్రమంలో రిటైర్డ్ హెడ్మాస్టర్ ఎన్.వెంకటేశ్వర్లురెడ్డి, సాంబశివచారిటబుల్ ట్రస్ట్ సేవాకార్యక్రమాల నిర్వాహకులు కె.వి.శేషారెడ్డి, మల్లవరపు జయేంద్రప్రసాద్‌రెడ్డి, జిల్లా ప్రభుత్వ ఉన్నతపాఠశాలల ప్రధానోపాధ్యాయులసంఘ అధ్యక్షుడు సోమవరపు భాస్కరరెడ్డి, జనవిజ్ఞానవేదిక మండల అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, రెడ్‌క్రాస్‌సొసైటి వైస్‌చైర్మెన్ మొహ్మద్ సాధిక్‌హుస్సేన్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రతిభా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ పోలీస్ స్టేషన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు

- సుప్రీంకోర్టు ఊహించని ఆదేశాలు జారీ చేసింది.
- ప్రతీ పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.
- అన్ని పోలీస్ స్టేషన్లలోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేశంలోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను సుప్రీంకోర్టు ఆదేశించింది.
- ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లలో దారుణమైన అనుభవాలు ఎదురవుతున్నాయి.
- అధికారం ఉన్నవారికి.. డబ్బులు ఉన్నవారికి పోలీసులు కొమ్ముకాస్తూ.. సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్నారనే ఆరోపణలు మాత్రం పోవటంలేదు.
- కొన్ని పీఎస్ లు ఏకంగా సెటిల్ మెంట్ల కు అడ్డాగా మారుతున్నాయి.
- లాకప్ డెత్, బెదరింపులు, వసూళ్లు, అక్రమార్కులకు అండదండగా ఉంటున్నారనే ఆరోపణలతో ఆ వ్యవస్థ పై నమ్మకం లేని పరిస్థితి నెలకొంది.
- కొన్ని స్టేషన్‌లలో మాటల్లో చెప్పలేని ఘోరాలు కూడా జరగుతున్నాయి.



- ఇలా పీఎస్ లలో జరిగేది ప్రతీదీ పారదర్శకంగా ఉండాలనే ఉద్దేశ్యంతో, తద్వారా సామాన్యులకు న్యాయం జరగాలనే యోచనతో పీఎస్ ల విషయంలో సుప్రీం కోర్టు జూలు విదిలించింది.
- అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లకు ఆదేశాలు జారీ చేసింది. దీనికి సంబంధించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ఆదేశించింది.

# అంటరానితనం అనే దురాచారం ఒక మూఢ విశ్వాసం.

**అంటరాని తనం నిషేధ చట్టం -1995.**

తోటి మానవుని, మానవునిగా చూడలేని మూఢ విశ్వాసం. ఈ అంటరానితనం అనాదిగా సమాజంలో ఉంటూ, ఈ నాటికి కూడా కొన్ని సమాజాలలో కొనసాగుతూనే ఉంది. భారతదేశంలో హిందూ మతంలోని కుల వ్యవస్థకు సంబంధించిన నియమాలతో అంటరానితనం ఒకటి. దీనినే అస్పృస్యత అని కూడా అంటారు. హిందూమతంలోని చాతుర్వర్ణ వ్యవస్థ అనేది ఉంది. అనగా బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలు. నాలుగోవర్ణమైన శూద్ర వార్ణాల వారు అంటరాని వారుగా పరిగణింపబడ్డారు. ఆధునిక సామాజిక వ్యవస్థలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర వర్ణాలలో తేడాలు తగ్గినప్పటికీ శూద్రుల పట్ల ఈ సాంఘిక దూరాన్ని అంటరాని తనంగా యిప్పటికీ పాటిస్తున్నారు.

**పుట్టుపూర్వోత్తరాలు**

ప్రాచీన హిందూమతంలో అంటరానితనం కుల వ్యవస్థలో ఎక్కడా ఉన్న నిదర్శనాలు లేవు. చాతుర్వర్ణాలను గురించే మనపురాణాలలో చెప్పబడింది. పంచమ వర్ణాన్ని గురించి చెప్పబడలేదు. ఆర్యులు మన దేశానికి వచ్చిన తర్వాత హిందువులలో కొందరు వారి ఆచార వ్యవహారాలను పాటిస్తూ వారిలో కలిసిపోయారు. వారిలో కలవకుండా మిగిలిన వారే పంచములు లేదా అంటరానివారుగా పరిగణింపబడ్డారు. కొన్ని మతపరమైన శుచి, అశుచి భావనల నుండి అస్పృశ్య కులాలు ఉద్భవించినట్లు 'గుర్యే' అనే శాస్త్రవేత్త అభిప్రాయం. పంచములు హీన వృత్తులను చేపట్టడం వలన అస్పృశులుగా పరిగణింపబడ్డారు. ఈ విధంగా పంచముల పుట్టుక జాతి పర్యవసానమని కొందరు, వృత్తిపరమైన వర్యవసానమని కొందరి అభిప్రాయం. అంటరానితనం అనేది తక్కువ స్థాయి పని అని సమాజంలో

అంటరానితనం అనేది కొన్ని సామాజిక సమూహాల తక్కువ స్థితి. ఇది సాధారణంగా హిందూ కుల వ్యవస్థతో ముడిపడి ఉంటుంది కానీ ఇలాంటి సమూహాలు హిందూమతం వెలుపల ఉన్నాయి.

ఉదాహరణకు జపాన్‌లోని బురాకుమిన్, దక్షిణాఫ్రికాలో నల్లజాతీయులు, రువాండాలోని హుటు, త్వా. ఇరవై ఒకటవ శతాబ్దం ప్రారంభంలో భారత ఉపఖండంలో 160 మిలియన్లకు పైగా అంటరానివారు ఉన్నారని అంచనా.

అంటరానితనంబివివక్షత.....

ఇతర కుల సభ్యులతో కలిసి తినకుండా నిషేధం,

- గ్రామాలలోని టీ స్టాల్స్‌లో దళితులకు ప్రత్యేక త్రాగు నీటి పాత్రలు ఏర్పాటు
- గ్రామ కార్యక్రమాలు పండుగలలో, ఆహార ఏర్పాట్లలో వేరుగా పరిగణించడం
- గ్రామ దేవాలయాలలోకి ప్రవేశించకుండా నిషేధం
- ధనిక,అధిక కుల సభ్యుల ముందు చెప్పులు ధరించడం, గొడుగులు పట్టుకోవడం
- అగ్ర కులాల గృహాల్లోకి ప్రవేశించకుండా నిషేధం
- గ్రామం లోపల సైకిల్ తొక్కడం నిషేధం
- సాధారణ గ్రామ మార్గాన్ని ఉపయోగించకుండా నిషేధం

ప్రత్యేక శ్మశాన వాటికలు ●గ్రామం యొక్క సాధారణ / ప్రజా ఆస్తులు, వనరులకు (బావులు, చెరువులు, దేవాలయాలు మొదలైనవి) ఉపయోగించుకోవటానికి నిషేధం

- పాఠశాలల్లో దళిత పిల్లలను ప్రత్యేకంగా విభజించి కూర్చోబెట్టుట
- తమ "విధులను" నిర్వహించడానికి నిరాకరించినందుకు ఇతర కులాల సామాజిక బహిష్కరణలు

**భారతప్రభుత్వంచర్యలు......**

భారతదేశపు 1950 జాతీయ రాజ్యాంగం అంటరానితనం అభ్యాసాన్ని చట్టబద్ధంగా రద్దు చేస్తుంది, విద్యా సంస్థలు, ప్రజా సేవలు రెండింటిలోనూ అంటరానితనం నిర్మూలనకు సానుకూల చర్యలు తీసుకుంటన్నాయి. వీటిని నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల వంటి అధికారిక సంస్థలు భర్తీ చేస్తాయి.

అంటరానితనం" యొక్క అభ్యాసానికి, దాని నుండి ఉత్పన్నమయ్యే ఏదైనా వైకల్యాన్ని అమలు చేయడానికి మరియు దానితో అనుసంధానించబడిన విషయాల కోసం శిక్షను సూచించే చట్టం. భారత రిపబ్లిక్ యొక్క ఆరవ సంవత్సరంలో పార్లమెంట్ ఈ క్రింది విధంగా అమలు చేసింది: - 1 ఈ చట్టం భారతదేశానికి అంతటకు వర్తిస్తుంది ఈ చట్టం జూన్ 1, 1955, నోటిఫికేషన్ నెం. అధికారిక గెజిట్‌లో నోటిఫికేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం నియమించవచ్చు. 2. హొటల్' లో రిఫ్రెష్మెంట్ రూమ్, బోర్డింగ్ హౌస్, బస ఇల్లు, కాఫీ హౌస్ మరియు కేఫ్ ఉన్నాయి.

- 'స్థలం' లో ఇల్లు, భవనం, గుడారం మరియు ఓడ ఉన్నాయి.
- 'పబ్లిక్ ఎంటర్టైన్మెంట్ ప్లేస్' లో ప్రజలకు ప్రవేశం ఉన్న ఏ ప్రదేశం మరియు వినోదం అందించబడిన లేదా ఉంచబడిన ప్రదేశం ఉంటుంది.

**వివరణ :....**ఎంటర్టైన్మెంట్' లో ఏదైనా ప్రదర్శన, పనితీరు, ఆట, క్రీడ మరియు ఇతర రకాల వినోదాలు ఉంటాయి. ●'ప్రజా ఆరాధన స్థలం' అంటే ఏ పేరునైనా తెలిసినది, ఇది ప్రజా ధార్మిక ఆరాధన ప్రదేశంగా ఉపయోగించబడుతుంది లేదా సాధారణంగా అంకితం చేయబడినది లేదా సాధారణంగా ఉపయోగించబడుతుంది, ఏదైనా మతాన్ని ప్రకటించే లేదా ఏదైనా మతానికి చెందిన వ్యక్తులు ఏదైనా మతపరమైన సేవ యొక్క పనితీరు కోసం, లేదా అందులో ప్రార్థనలు చేయడం కోసం, దానిలోని ఏదైనా విభాగంబీ మరియు అన్ని భూములు మరియు అనుబంధ పుణ్యక్షేత్రాలను కలిగి ఉంటుంది లేదా అలాంటి ప్రదేశానికి జతచేయబడుతుంది. 'షాప్' అంటే హోల్‌సేల్ లేదా రిటైల్ లేదా హోల్‌సేల్ మరియు రిటైల్ ద్వారా వస్తువులను విక్రయించే ప్రాంగణం మరియు లాండ్రీ, హెయిర్ కటింగ్ సెలూన్ మరియు కస్టమర్లకు సేవలు అందించే ఇతర ప్రదేశాలు ఉన్నాయి.

**3. మత వైకల్యాలను అమలు చేసినందుకు శిక్ష**

."అంటరానితనం" ఆధారంగా ఎవరైతే ఏ వ్యక్తిని నిరోధిస్తారు-

(ఎ) ఒకే మతాన్ని ప్రకటించే లేదా ఒకే మత వర్గానికి చెందిన లేదా దానిలోని ఏ విభాగానికి చెందిన ఇతర వ్యక్తులకు తెరిచిన బహిరంగ ప్రార్థనా స్థలంలోకి ప్రవేశించకుండాబీ లేదా (బి) ఆరాధించడం లేదా ప్రార్థనలు చేయడం లేదా ఏదైనా ప్రజా ప్రార్థనా స్థలంలో ఏదైనా మతపరమైన సేవ చేయడం, లేదా స్నానం చేయడం లేదా ఏదైనా పవిత్ర ట్యాంక్, బావి, వసంత లేదా వాటర్‌కోర్స్ యొక్క జలాలను అదే పద్ధతిలో మరియు అదే స్థాయిలో ఉపయోగించడం ఒకే మతాన్ని ప్రకటించే ఇతర వ్యక్తులకు లేదా అదే మత వర్గానికి చెందిన లేదా దానిలోని ఏదైనా విభాగానికి చెందిన వ్యక్తికి అనుమతి ఉంది. ఆరునెలల వరకు జైలు శిక్షతో లేదా ఐదు వందల రూపాయల వరకు జరిమానాతో లేదా రెండింటితో శిక్షార్హమైనది

**వివరణ:.....**-ఈ విభాగం మరియు సెక్షన్ 4 యొక్క ప్రయోజనాల కోసం బౌద్ధ, సిక్కు లేదా జైన మతాన్ని ప్రకటించే వ్యక్తులు లేదా హిందూ మతాన్ని ప్రకటించే వ్యక్తులు దాని రూపాలు లేదా పరిణామాలలో విరాషైవులు, లింగాయత్‌లు, ఆదివాసులు, బ్రహ్మో అనుచరులు, ప్రార్థన, ఆర్య సమాజ్ మరియు స్వామినారాయణ సంప్రాదే హిందువులుగా పరిగణించబడుతుంది.

4. సామాజిక వైకల్యాలను అమలు చేసినందుకు శిక్ష

"అంటరానితనం" ఆధారంగా ఎవరైతే ఏ వ్యక్తికైనా సంబంధించి ఏదైనా వైకల్యాన్ని అమలు చేస్తారు- (i) ఏదైనా దుకాణం, పబ్లిక్ రెస్టారెంట్, హొటల్ లేదా పబ్లిక్ ఎంటర్టైన్మెంట్ ప్రదేశానికి ప్రాప్యతబీ లేదా

. అటువంటి వ్యక్తి వంటిబీ లేదా

(iii) ఏదైనా వృత్తి యొక్క అభ్యాసం లేదా ఏదైనా వృత్తి, వాణిజ్యం లేదా వ్యాపారం కొనసాగించడంబీ లేదా

. ప్రకరణం, లేదా పబ్లిక్ రిసార్ట్ యొక్క ఇతర ప్రదేశాలు, ఇతర సభ్యులు, లేదా ఒకే మతాన్ని ప్రకటించే వ్యక్తులు లేదా ఒకే మత వర్గానికి చెందినవారు లేదా దానిలోని ఏదైనా విభాగానికి చెందినవారు, అలాంటి వ్యక్తికి, ఉపయోగించడానికి లేదా ప్రాప్యత కలిగి ఉండటానికిబీ లేదా

(V) స్వచ్ఛంద లేదా ప్రజా ప్రయోజనం కోసం ఉపయోగించిన ఏదైనా స్థలాన్ని పూర్తిగా లేదా పాక్షికంగా రాష్ట్ర నిధుల నుండి నిర్వహించడం లేదా సాధారణ ప్రజల వినియోగానికి అంకితం చేయడం లేదా ఒకే మతాన్ని ప్రకటించే వ్యక్తులు లేదా చెందినవారు అదే మతపరమైన వర్గం లేదా దానిలోని ఏదైనా విభాగంబీ లేదా (Vi) సామాన్య ప్రజల ప్రయోజనం కోసం లేదా ఒకే మతాన్ని ప్రకటించే వ్యక్తులు లేదా ఒకే మత వర్గానికి చెందినవారు లేదా దానిలోని ఏదైనా విభాగానికి చెందిన వ్యక్తి యొక్క ప్రయోజనం కోసం సృష్టించబడిన ఛారిటబుల్ ట్రస్ట్ కింద ఏదైనా ప్రయోజనం పొందడంబీ లేదా (Vii) ఏదైనా బహిరంగ రవాణా యొక్క ఉపయోగం లేదా యాక్సెస్‌బీ లేదా (Viii) ఏ ప్రాంతంలోనైనా, ఏదైనా నివాస ప్రాంగణాల నిర్మాణం, సముపార్జన లేదా వృత్తిబీ లేదా (ix) సామాన్య ప్రజలకు, లేదా ఒకే మతాన్ని ప్రకటించే లేదా ఒకే మత వర్గానికి చెందిన లేదా దానిలోని ఏదైనా విభాగానికి చెందిన వ్యక్తులకు తెరిచిన ఏదైనా ధర్మహాల, సారై లేదా ముసాఫిరానా వాడకంబీ లేదా (X) ఏదైనా సామాజిక లేదా మతపరమైన ఆచారం, ఉపయోగం లేదా వేడుకలను పాటించడం లేదా ఏదైనా మత %జూతీశీషవంంఱశీఅ% రేగింపులో పాల్గొనడంబీ లేదా (Xi) ఆభరణాలు మరియు సొగసు వాడకం ఆరు నెలల వరకు జైలు శిక్షతో లేదా ఐదు వందల రూపాయల వరకు జరిమానాతో లదా రెండింటితో శిక్షార్హమైనది. 5. వ్యక్తులను ఆసుపత్రులలో చేర్పించడానికి నిరాకరించినందుకు శిక్ష (ఏ)"అంటరానితనం" ఆధారంగా ఎవరైతే - . లేదా (బి) పైన పేర్కొన్న ఏదైనా సంస్థలో ప్రవేశించిన తరువాత అలాంటి వ్యక్తిపై వివక్ష చూపే ఏదైనా చర్య చేస్తుందిబీ ఆరు నెలల వరకు జైలు శిక్షతో లేదా ఐదు వందల రూపాయల వరకు జరిమానాతో లేదా రెండింటితో శిక్షార్హమైనది. 6. వస్తువులను విక్రయించడానికి లేదా సేవలను అందించడానికి నిరాకరించినందుకు శిక్ష. "అంటరానితనం" ఆధారంగా ఎవరైతే ఏ వస్తువులను విక్రయించడానికి నిరాకరిస్తారో లేదా ఏ వ్యక్తికి ఒకే సమయంలో మరియు ప్రదేశంలో ఏ సేవను అందించడానికి నిరాకరిస్తారో మరియు అదే నిబంధనలు మరియు షరతులపై లేదా అటువంటి వస్తువులు అమ్మబడిన లేదా సేవలను అందించేవారు సాధారణ వ్యాపారంలో ఉన్న ఇతర వ్యక్తులు ఆరు నెలల వరకు జైలు శిక్షతో లేదా ఐదు వందల రూపాయల వరకు జరిమానాతో లేదా రెండింటితో శిక్షించబడతారు.

7. "అంటరానితనం" వల్ల ఉత్పన్నమయ్యే ఇతర నేరాలకు శిక్ష .- (1) ఎవరైతే- (ఎ) రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం "అంటరానితనం" రద్దు చేయబడిన కారణంగా ఏ వ్యక్తి అయినా తనకు లభించే హక్కును ఉపయోగించకుండా నిరోధిస్తుందిబీ లేదా.....(బి) వేధింపులు, గాయాలు, కోపాలు, అడ్డంకులు లేదా కారణాలు లేదా అటువంటి హక్కు లేదా వేధింపుల యొక్క వ్యాయామంలో ఏ వ్యక్తికైనా ఆటంకం కలిగించే ప్రయత్నాలు, అటువంటి హక్కును వినియోగించుకున్న కారణంగా ఏ వ్యక్తి అయినా గాయపడటం, బాధించడం లేదా బహిష్కరించడం. లేదా.....(సి)మాటల ద్వారా, మాట్లాడే లేదా వ్రాసిన, లేదా సంకేతాల ద్వారా లేదా కనిపించే ప్రాతినిధ్యాల ద్వారా లేదా, ఏదైనా వ్యక్తి లేదా తరగతి వ్యక్తులు లేదా ప్రజలను సాధారణంగా ఏ రూపంలోనైనా "అంటరానితనం" సాధన చేయడానికి ప్రేరేపిస్తుంది లేదా ప్రోత్సహిస్తుందిబీ ఆరు నెలల వరకు జైలు శిక్షతో లేదా ఐదు వందల రూపాయల వరకు జరిమానాతో లేదా రెండింటితో శిక్షార్హమైనది.

**వివరణ:...ఒక వ్యక్తి మరొక వ్యక్తిని బహిష్కరించాలని భావిస్తారు-**

(ఎ) అలాంటి వ్యక్తిని అనుమతించటానికి నిరాకరిస్తుంది లేదా అలాంటి వ్యక్తిని అనుమతించడానికి నిరాకరిస్తుంది, ఏదైనా ఇల్లు లేదా భూమిని ఉపయోగించడం లేదా ఆక్రమించడం లేదా వ్యవహరించడానికి, పని చేయడానికి, అద్దెకు ఇవ్వడానికి లేదా వ్యాపారం చేయడానికి నిరాకరిస్తుంది. అతన్ని లేదా అతని నుండి ఏదైనా ఆచార సేవను స్వీకరించడం లేదా సాధారణ వ్యాపార కోర్సులో ఇటువంటి పనులు సాధారణంగా చేయబడే నిబంధనలపై చెప్పిన ఏదైనా చేయటానికి నిరాకరించిన లేదా (బి) అటువంటి ఇతర వ్యక్తితో అతను సాధారణంగా నిర్వహించే సామాజిక, వృత్తిపరమైన లేదా వ్యాపార సంబంధాలకు దూరంగా ఉండాలి. (2) ఎవరైతే- (i) తన సంఘానికి చెందిన ఏ వ్యక్తికి లేదా దానిలోని ఏ విభాగానికి అయినా అలాంటి సంఘం లేదా విభాగంలో సభ్యుడిగా అర్హత ఉన్న ఏ హక్కు లేదా హక్కును నిరాకరిస్తాడు, లేదా (ii) అటువంటి వ్యక్తి "అంటరానితనం" పాటించటానికి నిరాకరించినందున లేదా అలాంటి వ్యక్తి ఈ చట్టం యొక్క వస్తువులను మెరుగుపర్చడానికి ఏదైనా చర్య చేశాడనే కారణంతో, అటువంటి వ్యక్తి యొక్క మాజీ కమ్యూనికేషన్‌లో ఏదైనా పాల్గొంటుంది, జైలు శిక్షతో శిక్షించబడాలి ఇది ఆరు నెలల వరకు లేదా జరిమానాతో ఐదు వందల రూపాయల వరకు లేదా రెండింటితో పొడిగించవచ్చు. 8. కొన్ని సందర్భాల్లో లైసెన్సులను రద్దు చేయడం లేదా నిలిపివేయడంసెక్షన్ 6 కింద నేరానికి పాల్పడిన వ్యక్తి ఏదైనా వృత్తి, వాణిజ్యం, పిలుపు లేదా ఉపాధికి సంబంధించి ప్రస్తుతానికి ఏదైనా చట్టం ప్రకారం ఏదైనా లైసెన్స్‌ను కలిగి ఉన్నప్పుడు, నేరం జరిగినప్పుడు, కోర్టు ప్రయత్నిస్తుంది నేరం, ఆ విభాగం కింద అటువంటి వ్యక్తికి బాధ్యత వహించగల ఇతర జరిమానా లేకుండా, లైసెన్స్ రద్దు చేయబడాలని లేదా కోర్టు సరిపోతుందని భావించే కాలానికి సస్పెండ్ చేయబడాలని నిర్దేశించవచ్చు మరియు కోర్టు యొక్క ప్రతి ఉత్తర్వును రద్దు చేయడం లేదా నిలిపివేయడం అటువంటి చట్టం ప్రకారం లైసెన్స్‌ను రద్దు చేయడానికి లేదా నిలిపివేయడానికి అధికారం ఉన్న అధికారం ఆమోదించినట్లుగా లైసెన్స్ ప్రభావం ఉంటుంది. 9. ప్రభుత్వం ఇచ్చే గ్రాంట్ల పునప్రారంభం లేదా సస్పెన్షన్

ప్రభుత్వం నుండి భూమి లేదా డబ్బు మంజూరు చేసిన ప్రజా ఆరాధన స్థలం యొక్క మేనేజర్ లేదా ధర్మకర్త ఈ చట్టం ప్రకారం నేరానికి పాల్పడినట్లు మరియు అటువంటి అప్పీల్ లేదా పునర్విమర్శలో అటువంటి శిక్షను తిప్పికొట్టడం లేదా రద్దు చేయడం లేదు, కేసు యొక్క పరిస్థితులు అటువంటి కోర్సును కోరుకుంటే, మొత్తం లేదా అటువంటి మంజూరు యొక్క ఏదైనా భాగాన్ని సస్పెండ్ చేయడం లేదా తిరిగి ప్రారంభించడాన్ని ప్రభుత్వం నిర్దేశిస్తుంది.

10. నేరం :- ఈ చట్టం ప్రకారం ఎవరైతే ఏదైనా నేరానికి పాల్పడితే వారు నేరానికి ఇచ్చిన శిక్షతో శిక్షించబడతారు.



11. తదుపరి నేరారోపణపై మెరుగైన పెనాల్టీ :- ఈ చట్టం క్రింద ఒక నేరానికి పాల్పడినవారికి లేదా అలాంటి నేరానికి పాల్పడినవారికి మళ్లీ అలాంటి నేరానికి లేదా అపరాధానికి పాల్పడినట్లు రుజువైతే, అటువంటి ప్రతి తదుపరి శిక్షపై, జైలు శిక్ష మరియు జరిమానాతో శిక్షించబడాలి. 12. కొన్ని సందర్భాల్లో కోర్టుల అంచనా:- రాజ్యాంగంలోని ఆర్టికల్ 366 లోని క్లాజ్ (24) లో నిర్వచించిన విధంగా షెడ్యూల్డ్ కులంలోని సభ్యుడికి సంబంధించి ఈ చట్టం ప్రకారం ఏదైనా నేరానికి పాల్పడితే, కోర్టు నిరూపించాలి తప్ప, అలాంటి చర్య ('అంటరానితనం') 13. సివిల్ కోర్టుల అధికార పరిధిని పరిమితం చేయడం.- (1) ఏ సివిల్ కోర్టు అయినా దావా వేయడం లేదా కొనసాగించడం లేదా ఏదైనా డిక్రీ లేదా ఉత్తర్వులను జారీ చేయకూడదు లేదా పూర్తిగా లేదా పాక్షికంగా ఏదైనా డిక్రీ లేదా ఆర్డర్‌ను అమలు చేయకూడదు. లేదా అలాంటి అమలు ఏ విధంగానైనా ఈ చట్టం యొక్క నిబంధనలకు విరుద్ధంగా ఉంటుంది. (2) "అంటరానితనం" ఆధారంగా ఏ వ్యక్తికైనా ఏదైనా వైకల్యాన్ని విధించే ఏ ఆచారం లేదా వాడకాన్ని ఏ కోర్టు తీర్పు ఇవ్వడంలో లేదా ఏదైనా డిక్రీ లేదా ఆర్డర్‌ను అమలు చేయడంలో ఏ కోర్టు గుర్తించదు.

**కంపెనీల ద్వారా......** 14. ఆఫెన్సెస్(నేరాలు)

.(1) ఈ చట్టం ప్రకారం నేరం చేసిన వ్యక్తి ఒక సంస్థ అయితే, ఆ సమయంలో నేరం చేసిన ప్రతి వ్యక్తి సంస్థ యొక్క వ్యాపారం యొక్క నిర్వహణకు బాధ్యత వహిస్తాడు మరియు బాధ్యత వహిస్తాడు. నేరానికి పాల్పడినట్లు భావించబడాలి మరియు దానికి వ్యతిరేకంగా శిక్షించబడాలి మరియు తదనుగుణంగా శిక్షించబడాలి. తనకు తెలియకుండానే నేరం జరిగిందని నిరూపిస్తే లేదా అలాంటి నేరం జరగకుండా నిరోధించడానికి అతను తగిన శ్రద్ధ వహించాడని నిరూపిస్తే, ఈ ఉప-విభాగంలో ఏదీ అలాంటి వ్యక్తిని ఏ శిక్షకు గురిచేయదు

(2) ఉప-సెక్షన్ (1) లో ఏదైనా ఉన్నప్పటికీ, ఈ చట్టం ప్రకారం ఏదైనా డైరెక్టర్ లేదా మేనేజర్, కార్యదర్శి లేదా సంస్థ యొక్క ఇతర అధికారి సమ్మతితో నేరం జరిగితే, అటువంటి డైరెక్టర్, మేనేజర్, కార్యదర్శి లేదా ఇతర అధికారి ఆ నేరానికి దోషిగా కూడా పరిగణించబడుతుంది మరియు దానికి వ్యతిరేకంగా కొనసాగడానికి మరియు తదనుగుణంగా శిక్షించబడాలి.

వివరణ:.....ఈ విభాగం యొక్క ప్రయోజనాల కోసం.....

(ఎ) 'కంపెనీ' అంటే ఏదైనా బాడీ కార్పొరేట్ మరియు వ్యక్తుల యొక్క సంస్థ లేదా ఇతర అనుబంధాన్ని కలిగి ఉంటుందిబీ మరియు

(బి) సంస్థకు సంబంధించి 'డైరెక్టర్' అంటే సంస్థలో భాగస్వామి

15. చట్టం క్రింద ఉన్న కార్యకలాపాలు గుర్తించదగినవి మరియు సమ్మేళనం చేయగలవి 1898- క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో ఏదైనా ఉన్నప్పటికీ

(ఎ) ఈ చట్టం క్రింద ప్రతి నేరం గుర్తించదగినదిబీ మరియు

(బి) అటువంటి ప్రతి నేరానికి, కోర్టు అనుమతితో, సమ్మేళనం చేయవచ్చు.

16. ఇతర చట్టాలను భర్తీ చేయడానికి చర్య తీసుకోండి

ఈ చట్టంలో స్పష్టంగా అందించినట్లుగా సేవ్ చేయండి, ఈ చట్టం యొక్క నిబంధనలు ఏ ఇతర చట్టంలోనైనా ప్రస్తుతానికి అమల్లో ఉన్నప్పటికీ, లేదా ఏదైనా ఆచారం లేదా ఉపయోగం లేదా ఏదైనా పరికరం వల్ల ఏదైనా ప్రభావం చూపిస్తాయి. చట్టం లేదా ఏదైనా కోర్టు లేదా ఇతర అధికారం యొక్క ఏదైనా డిక్రీ లేదా ఆర్డర్.

17. Repeal. ఉపసంహరణ.....

షెడ్యూల్‌లో పేర్కొన్న చట్టాలు వారు లేదా అందులో ఉన్న ఏదైనా నిబంధనలు ఈ చట్టానికి లేదా అందులో ఉన్న ఏదైనా నిబంధనలకు అనుగుణంగా లేదా అసహ్యంగా ఉన్నంతవరకు రద్దు చేయబడతాయి.

THE SCHEDULE (See section 17)

1. బీహార్ హరిజన్ (పౌర వైకల్యాలను తొలగించడం) చట్టం, 1949 (బీహార్ చట్టం 1949). 2. బొంబాయి హరిజన్ (సామాజిక వైకల్యాలను తొలగించడం) చట్టం, 1946 (బాంబే చట్టం 10 యొక్క 1947). 3. బొంబాయి హరిజన్ టెంపుల్ ఎంట్రీ యాక్ట్, 1947 (బాంబే యాక్ట్ 35 ఆఫ్ 1947). 4. సెంట్రల్ ప్రావిన్స్ మరియు బెరార్ షెడ్యూల్డ్ కులాలు (పౌర వైకల్యాలను తొలగించడం) చట్టం, 1947 (సెంట్రల్ ప్రావిన్స్ మరియు 1947 యొక్క బెరార్ చట్టం 24). 5. సెంట్రల్ ప్రావిన్స్ మరియు బెరార్ టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ యాక్ట్, 1947 (సెంట్రల్ ప్రావిన్స్ అండ్ బెరార్ యాక్ట్ 41 1947. 6. తూర్పు పంజాబ్ (మత మరియు సామాజిక వైకల్యాల తొలగింపు చట్టం, 1948 (1948 లో తూర్పు పంజాబ్ చట్టం 14). 7. మద్రాస్ పౌర వైకల్యాల తొలగింపు చట్టం, 1938 (1938 లో మద్రాస్ చట్టం 21). 8. ఒరిస్సా పౌర వైకల్యాల తొలగింపు చట్టం, 1946 (1946 లో ఒరిస్సా చట్టం 11). 9. ఒరిస్సా టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ యాక్ట్, 1948 (ఒరిస్సా యాక్ట్ 11 ఆఫ్ 1948). 10. యునైటెడ్ ప్రావిన్స్ సామాజిక వైకల్యాల తొలగింపు చట్టం, 1947 (1947 లో U.P.Act 14). 11. పశ్చిమ బెంగాల్ హిందూ సామాజిక వికలాంగుల తొలగింపు చట్టం, 1948 (పశ్చిమ బెంగాల్ చట్టం 37 యొక్క 1948). 12. హైదరాబాద్-హరిజన్ టెంపుల్ ఎంట్రీ రెగ్యులేషన్, 1358 ఎఫ్ (1358 ఫస్లీలో 55). 13. హైదరాబాద్ హరిజన్ (సామాజిక వైకల్యాల తొలగింపు) నియంత్రణ, 1358 ఎఫ్ (1358 ఫస్లీలో నెం .56). 14. మధ్య భారత్ హరిజన్ అయోగ్తా నివాన్ విధన్, సంవత్ 2005 (మధ్య భారత్ చట్టం 1949 నాటి 15). 15. పౌర వైకల్యాల తొలగింపు చట్టం, 1943 (1943 లో మైసూర్ చట్టం 42). 16. మైసూర్ టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ యాక్ట్, 1948 (మైసూర్ యాక్ట్ 14 ఆఫ్ 1948). 17. సౌరాష్ట్ర హరిజన్ (సామాజిక వైకల్యాలను తొలగించడం) ఆర్డినెన్స్ (1948 యొక్క నెం. XL). 18. ట్రావెన్కోర్-కొచ్చిన్ సామాజిక వైకల్యాల తొలగింపు చట్టం, 1125 (ట్రావెన్కోర్-కొచ్చిన్ చట్టం 8 యొక్క 1125). ట్రావెన్కోర్-కొచ్చిన్ టెంపుల్ ఎంట్రీ (వికలాంగుల తొలగింపు) చట్టం, 1850 (ట్రావెన్కోర్-కొచ్చిన్ చట్టం 27 యొక్క 1950).

20. కూర్గ్ షెడ్యూల్డ్ కులాలు (పౌర మరియు సామాజిక వైకల్యాల తొలగింపు) చట్టం, 1949 (1949 లో కూర్గ్ చట్టం 1).

21. కూర్గ్ టెంపుల్ ఎంట్రీ ఆథరైజేషన్ యాక్ట్, 1949 (కూర్గ్ యాక్ట్ 2 ఆఫ్ 1949). లు ఉన్నాయి.